Crime Mirror QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
24-1-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 73

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టులో ఊరట

### రైతు మహా ధర్నాకు అనుమతి

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల వేళ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ..

మిగతా 2లో

## నేను తీసుకునే రెమ్యూనరేషన్ చాలా తక్కువ

### అది కూడా అంతా వైట్‌లోనే తీసుకుంటా

### నటుడు వెంకటేశ్ స్పష్టీకరణ



హైదరాబాద్,జనవరి 23(ఆర్ఎన్ఎ): టాలీవుడ్‌లో అగ్ర నిర్మాతల ఇళ్లలో రెండు మూడు రోజులుగా కొనసాగుతున్న ఐటీ దాడులు కలకలంగా మారాయి. అయితే ఈ రెండు రోజుల్లో వారు ఏం పట్టుకున్నారనేది బయటికి రాలేదు కానీ..




# తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ

### హైదరాబాద్‌లో అత్యాధునిక డేటా సెంటర్

### ముందుకొచ్చిన టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ

### రూ.15,000 కోట్లతో టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ఎంవోయూ

### సిఎం రేవంత్, శ్రీధర్‌బాబుల సమక్షంలో ఒప్పందం

హైదరాబాద్,జనవరి 23(ఆర్ఎన్ఎ): తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ కొనసాగుతోంది. హైదరాబాద్‌లో అత్యాధునిక డేటా సెంటర్‌ను అమెరికాకు చెందిన టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది. రూ.15,000 కోట్లతో టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ఎంవోయూ కుదుర్చుకుంది. 300 మెగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటు కానుంది. దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో రాష్ట్ర ప్రభుత్వంతో

మిగతా 2లో

## పాత రికార్డులన్నీ బ్రేక్

- ఒకే రోజు మూడు కంపెనీల ద్వారా
- రాష్ట్రానికి రూ. రూ.56,300 కోట్ల పెట్టుబడులు
- కంపెనీల ఏర్పాటుతో దాదాపు 10,800 ఉద్యోగావకాశాలు
- తెలంగాణలో అమెజాన్ భారీ పెట్టబడి
- రూ.60వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు అంగీకారం
- తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న దిగ్గజసంస్థ

## మంత్రి సీతక్క వ్యాఖ్యలతో పల్లెల్లో ఎన్నికల ఫీవర్

### ఏ నలుగురు ఉన్న చోట్ల ఎన్నికలపై చర్చ

### స్థానిక సంస్థల ఎన్నికలపై ఊహాగానాలు

### త్వరలో రాష్ట్రంలోని 540 మండలాల్లోని 12,966 గ్రామాల్లోని సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణలోని పల్లెల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల ఫీవర్ మొదలైంది. గ్రామాల్లో ఏ నలుగురు ఓ చోట గూమి కూడినా స్థానిక సంస్థల ఎన్నికల గురించే మాట్లాడుకుంటున్నారు. ఈసారి ఎవరు పోటీ చేస్తారు..? పోటీ చేసే ఫలానా మల్లయ్య లేదా ఎల్లయ్య గెలుస్తాడా..? ఓట్లు పడతాయా..? అని సీరియస్ డిస్కషన్ పెట్టుంటున్నారు. ఇక నోటిఫికేషన్ ఎప్పుడెప్పుడు వస్తుందా..? అని ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు సైతం ఎదురు చూస్తున్నారు.

మిగతా 2లో




## పారిశ్రామికవేత్తలతో

# లోకేశ్ వరుస భేటీలు

### అపోలో టైర్స్ వైస్ ఛైర్మన్ నీరజ్ కన్వర్‌తో చర్చలు

### అపోలో టైర్ల కంపెనీ ఏర్పాటుకు ఆహ్వానం

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** దావోస్‌లో ఏపీ బృందం పర్యటన కొనసాగుతోంది. దీనిలో భాగంగా అపోలో టైర్స్ వైస్ ఛైర్మన్ నీరజ్ కన్వర్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. ఏపీలో అపోలో టైర్ల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నాలెడ్జ్ ఎకానమీకి దోహదపడేలా ఆర్అండ్‌డీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. టైర్ల తయారీ, నిర్వహణలో శ్రామికశక్తి తయారీకి సహకరించాలని కోరారు. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల కోసం స్థానిక విద్యా సంస్థలతో కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.

మిగతా 2లో

## మేయర్, డిప్యూటీ మేయర్‌లపై

# అవిశ్వాస తీర్మానం

### పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం

### నగరంలో పనులు ఆగిపోయాయన్న తలసాని

### కమిషన్ ఇలంబర్తిని కలిసి వినతి పత్రం సమర్పణ

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** మేయర్, డిప్యూటీ మేయర్‌పై అవిశ్వాస తీర్మానంపై శనివారం పార్టీ మీటింగ్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.



మిగతా 2లో



## 29వ తేదీన ఒక్కరోజే 10 కోట్ల మంది రానున్న భక్తులు

### మౌనీ అమవాస్య సందర్భంగా ప్రత్యేకంగా 150 రైళ్లు

### ప్రయాగ్‌రాజ్‌కు పోటెత్తుతున్న భక్తజనం

**లక్నో,(క్రైమ్ మిర్రర్):** ప్రస్తుతం ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా అంగరంగ వైభవంగా జరుగుతోంది. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ మహా కుంభమేళా..

మిగతా 2లో

## 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి

### అందుకు అనుగుణంగా శరవేగంగా పనులు

### సిఎం చంద్రబాబు లక్ష్యం కూడా అదే

### డయాఫామ్ పనులు పరిశీలించిన మంత్రి నిమ్మల

**పోలవరం,(క్రైమ్ మిర్రర్):** 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలనే లక్ష్యంతో పనులు చేస్తున్నామని, సీఎం చంద్రబాబు కూడా అదే లక్ష్యంతో ఉన్నారని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పోలవరం ప్రాజెక్టులో ప్రధానమైన డయాఫ్రమ్ వాల్ పనులను ఆయన పరిశీలించారు. యంత్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు.



మిగతా 2లో

# తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ

(మొదటి పేజీ తరువాయి)

టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ప్రెసిడెంట్ సచిత్ అహుజాతో సీఎం రేవంత్ రెడ్డి , ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఉన్నతాధికారులు ఈ ఒప్పందం చేసుకున్నారు. టిల్‌మాన్ గ్లోబల్ హోల్డింగ్స్‌తో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యం హైదరాబాద్ స్థాయిని మరింత పెంచుతుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావటం పట్ల టిల్‌మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ అధ్యక్షుడు సచిత్ అహుజా సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉన్న మౌలిక సదుపాయాలు, దార్శనిక నాయకత్వం తమను ఆకట్టుకుందని సచిత్ అన్నారు. అలాగే.. హైదరాబాద్‌లో 5000 కోట్ల పెట్టుబడులకు అమెరికా సంస్థ ఉర్సా క్లస్టర్స్ ముందుకొచ్చింది. ఉర్సా క్లస్టర్స్ రాష్ట్రంలో అత్యాధునిక అర్టిఫిషియల్ డేటా సెంటర్ హబ్‌ను ఉర్సా క్లస్టర్ స్థాపించనుంది. ఒప్పందంపై ఉర్సా క్లస్టర్ సీవోవో సతీష్ అబ్బూరి, సీఆర్వో ఎరిక్ వార్నర్ సంతకం చేశారు. అలాగే హైదరాబాద్‌లో మరో డేటా సెంటర్ కూడా ఏర్పాటు కానుంది. బ్లాక్ స్టోన్ సంస్థ రూ.4,500 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదర్చుకుంది. హైదరాబాద్‌లో 150 మెగావాట్ల డేటా సెంటర్‌ను బ్లాక్ స్టోన్ ఏర్పాటు చేయనుంది. ఏఐ ఆధారిత సేవలను డాటా సెంటర్ అందించనుంది. కాగా..



ముఖ్యమంత్రి దావోస్ పర్యటన విజయవంతంగా కొనసాగింది. అనేక ప్రముఖ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువచ్చాయి. దాదాపు 10 ప్రముఖ కంపెనీలతో తెలంగాణ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదరగా.. 46 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఇక నేటితో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ముగియనుండటంతో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. దీంతో ఆయన శుక్రవారం హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.

# పాత రికార్డులన్నీ బ్రేక్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వేదికపై తెలంగాణ మరో కొత్త రికార్డు నమోదు చేసింది. గతంలో ఎన్నడూ లేనంతగా ఒకే రోజు భారీ పెట్టుబడులను సమీకరించింది. ముఖ్యంగా 3 కంపెనీల ద్వారా రాష్ట్రానికి రూ.56,300 కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదిరాయి. వీటి ద్వారా రాష్ట్ర యువతకు దాదాపు 10,800 ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. దేశంలో ఇంధన రంగంలో పేరొందిన సంస్థ 'సన్ పెట్రో కెమికల్స్' రాష్ట్రంలో రూ.45,500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకుంది. రాష్ట్రంలో భారీ పంప్డ్ స్టోరేజీ, జల విద్యుత్తు, సోలార్ విద్యుత్తు ప్రాజెక్టులను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై (ఎంవోయూ) సంతకం చేసింది. నాగర్‌కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో మూడు చోట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రో పవర్ ప్రాజెక్టులను నెలకొల్పనుంది. ఈ ప్రాజెక్టుల మొత్తం ఇంధన సామర్థ్యం 3,400 మెగావాట్లు. వీటికి 5,440 మెగావాట్ల సామర్థ్యముండే సోలార్ విద్యుత్తు ప్లాంట్లను అనుసంధానం చేస్తుంది. ఈ ప్రాజెక్టుల నిర్మాణ దశలోనే దాదాపు 7000 ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటివరకు దావోస్ వేదికపై తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న భారీ ఒప్పందం ఇదే. సన్ పెట్రో కెమికల్స్ ఎండీ దిలీప్ సాంఘ్వీతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఈ ఒప్పందంపై కీలక చర్చలు జరిపారు. పరిశ్రమల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్రెడ్డి, ఇన్వెస్టిమెంట్స్ ప్రమోషన్ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. సీఎం సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. సుస్థిరమైన ఇంధన వృద్ధి సాధించే తెలంగాణ లక్ష్య సాధనలో ఈ ఒప్పందం మైలురాయిగా నిలుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భారీ పెట్టుబడులకు ముందుకు వచ్చిన సన్ పెట్రో కెమికల్స్ ప్రతినిధులను అభినందించారు. ఈ ఒక్క ఒప్పందంతో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గత ఏడాది దావోస్లో సాధించిన రూ.40 వేల కోట్ల పెట్టుబడుల రికార్డును సమం చేసిందని అన్నారు. భవిష్యత్తు ఇంధన అవసరాల దృష్ట్యా క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీకి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. హరిత ఇంధన ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. సన్ పెట్రో కెమికల్స్ భాగస్వామ్యంతో భవిష్యత్తులో డిమాండ్‌కు అనుగుణంగా ఇంధన వనరులు సమకూరుతాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందంతో రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలతో పాటు నాగర్‌కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాలు పారిశ్రామికంగా వృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. మరోవైపు, తెలంగాణలో మరో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ అందుబాటులోకి రానుంది. రూ.10 వేల కోట్లతో దీనిని నెలకొల్పేందుకు కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ దావోస్‌లో రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. ఈ కంపెనీ 400 మెగావాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ నెలకొల్పుతుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 3,600 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. అటు, రాష్ట్రంలో మానవ రహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్ స్థాపించనున్నట్లు జేఎస్?డబ్ల్యూ సంస్థ ప్రకటించింది. అమెరికాకు చెందిన డిఫెన్స్ టెక్నాలజీ సంస్థ అనుబంధంతో ఈ యూనిట్ నెలకొల్పనుంది. దాదాపు రూ.800 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీనికి సంబంధించి దావోస్? వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో జేఎస్‌డబ్ల్యూ డిఫెన్స్ అనుబంధ సంస్థ అయిన జేఎస్‌డబ్ల్యూ యూఏవీ లిమిటెడ్ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంతో దాదాపు 200 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తెలంగాణ అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు క్రియాశీలంగా మారనుంది. ఐటీ, ఫార్మాతో పాటు అన్ని రంగాల పరిశ్రమలు తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయని, ఈ ఒప్పందంతో రక్షణ రంగంలో కీలక ఆవిష్కరణలతో పాటు డ్రోన్ టెక్నాలజీకి తెలంగాణ ప్రధాన కేంద్రంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం రక్షణ రంగంలో సరికొత్త ట్రెండ్ సృష్టిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు.

## పారిశ్రామికవేత్తలతో లోకేశ్ వరుస భేటీలు

రబ్బరు తోటలు, ప్రాసెసింగ్ కోసం మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. మరోవైపు నీరజ్ కన్వర్ మాట్లాడుతూ.. ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తులపై సహచర ఎగ్జిక్యూటివ్‌లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. కాంటన్ ఆఫ్ వాడ్ స్టేట్ కౌన్సిలర్ క్రిస్టెల్లాతో లోకేశ్ భేటీ అయ్యారు. స్విస్ నుంచి సాంకేతికత, యంత్రాల తయారీకి సహకారం కోరుతున్నట్లు చెప్పారు. హార్డ్‌వేర్, ఎలక్ట్రానిక్స్, రైలు, రైలు విడిభాగాల తయారీకి సహకరించాలన్నారు. ఫార్మాస్యూటికల్స్, వైద్య పరికరాల తయారీలో ఆర్‌అండ్‌డీ హబ్‌లు, విశ్వవిద్యాలయాలకు సహకారాన్ని అందించాలని కోరారు. ట్రేడ్ అండ్ ఎకనమిక్ పార్టనర్‌షిప్ అగ్రిమెంట్ (÷ఇఖం) ద్వారా సహకారం అందించాలన్నారు. స్థానిక తయారీదారులను యూరోపియన్ మార్కెట్‌కు కనెక్ట్ చేసేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు క్రిస్టెల్లా మాట్లాడుతూ.. ఏపీలో కీలక రంగాల్లో స్విస్ కంపెనీల పెట్టుబడులకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని చెప్పారు. ఎన్విజన్ సీఈవో లీ జంగ్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. 2030 నాటికి గ్రీన్ హైడ్రోజన్ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాలన్నారు. ఏడున్నర లక్షల మంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యమన్నారు. రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులకు ఏపీ పూర్తి అనుకూలమని చెప్పారు. రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీ పరికరాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని కోరారు. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, స్టార్టప్‌ల అభివృద్ధికి సహకరించాలని చెప్పారు. ప్రతిభావంతుల కోసం శిక్షణా కార్యక్రమాలు, వర్క్‌షాపులు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్విజన్ సీఈవో లీ జంగ్ మాట్లాడుతూ.. ఏపీ విజ్ఞప్తిపై డైరెక్టర్ల బోర్డులో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.

## నేను తీసుకునే రెమ్యూనరేషన్ చాలా తక్కువ

ఇంతకు ముందు ఎప్పుడు లేనంతగా ఈ ఐటీ రైడ్స్ జరుగుతుండటం విశేషం. ఈ ఐటీ రైడ్స్‌కి సంబంధించి గురువారం హైదరాబాద్‌లో జరిగిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా సక్సెస్ సెలబ్రేషన్స్‌లో వెంకటేష్ మాట్లాడారు. మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. ఆయన తన రెమ్యునరేషన్ ఎలా తీసుకుంటారో చెప్పుకొచ్చారు. టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోలు తమ రెమ్యూనరేషన్‌ను మొత్తం వైట్ తీసుకుంటే.. ఏ నిర్మాత కూడా బ్లాక్ చేయాల్సిన అవసరం లేదు. హీరోలు బ్లాక్ తీసుకోకుండా ఉంటే.. ఇంకెవరికీ మేము బ్లాక్ ఇచ్చే అవసరం లేదు. కేవలం హీరోల కోసమే మేము బ్లాక్ ఇవ్వాల్సి వస్తుంది. అలా బ్లాక్ ఇచ్చినదానికి.. మేము బ్లాక్‌లో ఇంట్రస్ట్ కట్టాల్సి వస్తుందని పెద్ద నిర్మాతలు ఈ మధ్య ఎక్కువగా చెబుతున్నారు.

# 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

బెంటో నైట్ మిశ్రమం ఎ÷-లాంటుతో పాటు సమీపంలోని ప్రయోగశాలను సందర్శించి ప్యానెల్ తవ్వకాల్లో వస్తున్న మెటీరియల్‌ను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇటీవల నిర్వాసితుల ఖాతాలకు రూ.వెయ్యి కోట్లు జమచేశామన్నారు. ఫిబ్రవరి 1 నుంచి 2వ కట్టరు పని ప్రారంభిస్తుందని.. మూడో కట్టరు ఏప్రిల్ నాటికి అందుబాటులోకి వస్తుందని చెప్పారు. మూడు కట్టర్ల ద్వారా త్వరితగతిన డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తామని, నిర్వాసితులకు కూడా పూర్తి న్యాయం చేస్తామని రామానాయుడు అన్నారు. నూతన డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును అధికారులు మంత్రికి వివరించారు. జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలో విధ్వంసం జరిగిందని ఆయన ఆరోపించారు. సీఎం చంద్రబాబు షెడ్యూల్ ప్రకటించినట్లుగానే జనవరిలోనే డయా ఫ్రం వాల్ పనులు మొదలుపెట్టాం.. డయా ఫ్రం వాల్ నిర్మాణ పనులు సగం పూర్తవ్వగానే, ఈసీఆర్ఎఫ్ డ్యాం పనులు కూడా మొదలుపెడతాం అని ఆయన అన్నారు. గతంలో 18 నెలలు కష్టపడి చంద్రబాబు డయా ఫ్రం వాల్ నిర్మిస్తే, జగన్ విధ్వంసం చేశాడు. జగన్ తుగ్లక్ పాలన ఫలితంగా పోలవరం ప్రాజెక్ట్ మరో 20 ఏళ్ళు వెనక్కి వెళ్ళిపోయిందని ఆయన విమర్శించారు. పాత డయా ఫ్రంవాల్ బదులు కొత్త డయా ఫ్రం వాల్ నిర్మాణం వల్ల మరో వెయ్యి కోట్లు అదనపు భారం పడింది. ఏడేళ్ళ క్రితం పోలవరం నిర్వాసితులకు రూ. 800 కోట్లు పరిహారం అందించిన చంద్రబాబే మరలా ఇప్పుడు మరో రూ. 1000 కోట్లు పరిహారం అందించారని వెల్లడించారు. 2019 ఎన్నికల ముందు పోలవరం నిర్వాసితులకు అదనంగా రూ. 10 లక్షల రూపాయల పరిహారం అందిస్తానని చెప్పి? గెలిచాక జగన్ నిర్వాసితులను మోసం చేశాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేంద్రాన్ని ఒప్పించి రూ. 12159 కోట్లు తీసుకొచ్చాం అని మంత్రి అన్నారు. నిర్వాసితులకు న్యాయం జరిగేలా, ప్రాజెక్టు నిర్మాణంతో పాటే, సమాంతరంగా పునరావాస కాలనీలు సైతం నిర్మిస్తాం. పోలవరం ప్రాజెక్టు పనులను షెడ్యూల్ ప్రకారం పూర్తి చేసి, గోదావరి జలాలను ఇటు ఉత్తరాంధ్ర, అంటు రాయలసీమకు తీసుకెళ్తాం.

# బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టులో ఊరట

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ పార్టీ భారీ రైతు మహా ధర్నా నిర్వహించేందుకు సిద్ధం కాగా.. పోలీసులు షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈనెల 21వ తేదీన నల్గొండ జిల్లా కేంద్రంలో ఈ రైతు మహా ధర్నాను నిర్వహించాలని.. ముందుగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధం కాగా.. అందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో బీఆర్ఎస్ వర్గాలు తెలంగాణ హైకోర్టుకు ఎక్కారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఈనెల 28వ తేదీన రైతు మహా ధర్నా నిర్వహించుకునేందుకు బీఆర్ఎస్‌కు అనుమతులు ఇచ్చింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ వర్గాలు సంతోషంలో ఉన్నాయి. ఈనెల 28వ తేదీన నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో రైతు ధర్నా నిర్వహించుకునేందుకు బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రైతు మహా ధర్నా నిర్వహించుకోవచ్చని హైకోర్టు తేల్చి చెప్పింది. ఇక బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే ఈ రైతు మహా ధర్నాకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఇతర నాయకులు హాజరు కానున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా.. కాంగ్రెస్ పార్టీ.. రాష్ట్రంలోని రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈ నేపథ్యంలోనే మొదట.. ఈనెల 21వ తేదీన ఈ రైతు మహాధర్నా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినా.. అందుకు పోలీసులు అనుమతించలేదు. అయితే జిల్లాల్లో ప్రస్తుతం గ్రామ సభలు, సంక్రాంతి రద్దీ కారణంగా బందోబస్తు ఇవ్వలేమంటూ నల్గొండ జిల్లా పోలీసులు ఈ రైతు మహా ధర్నాకు అనుమతి నిరాకరించారు.

# మంత్రి సీతక్క వ్యాఖ్యలతో పల్లెల్లో ఎన్నికల ఫీవర్

సర్పంచ్‌గా పోటీ చేయాలనుకుంటున్న వారు గ్రామాల్లోనే మకాం వేసి ప్రజల్ని మచ్చిక చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. మంచి, చెడులతో ఏమాత్రం సంబంధం లేకుండా గ్రామాల్లో ప్రతి కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మమేకమవుతున్నారు. మరికొందరు ఒకడుగు ముందుకేసి ప్రత్యేకంగా మేనిఫెస్టో సైతం రిలీజ్ చేస్తున్నారు. తమను గెలిపిస్తే.. గ్రామాన్ని అభివృద్ధి పథకంలో తీసుకెళ్తామంటూ హామీలు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ ఎన్నికలపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కీలక అప్డేట్ ఇచ్చారు. గ్రామ పంచాయతీలకు వీలైనంత త్వరలో ఎన్నికలను నిర్వహించేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. బీసీ రిజర్వేషన్ల ఖరారుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయగా.. ఇప్పటికే నివేదిక సిద్ధమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన ముగించుకొని వచ్చాక ఆమోదం పొందుతుందని తెలిపారు. బుధవారం సెక్రటేరియట్‌లో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడిన మంత్రి.. సీఎం రేవంత్ వచ్చాక పంచాయతీ ఎన్నికల ప్రక్రియ వేగం పుంజుకుంటుందని అన్నారు. కాగా, మంత్రి ప్రకటనతో ఆశావహుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఫిబ్రవరి చివరి వారంలో ఎన్నికలు ఉండే ఛాన్స్ ఉందని గత కొంత కాలంగా ప్రచారం జరుగుతోంది. దీంతో గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీలుగా పోటీ చేసే వారు ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. తెలంగాణలో మొత్తం 540 మండలాల్లోని 12,966 గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. 1,14,620 వార్డులకు రాష్ట్ర ఎన్నికల సంఘం పంచాయతీ ఎన్నికలను నిర్వహించనుంది. అందుకు సంబంధించిన జాబితాను పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమర్పించింది. క్రితంసారి 535 మండలాల్లోని 12,732 గ్రామాల్లో మొత్తం 1,13,152 వార్డులకు ఎన్నికలు జరిగాయి. ఈసారి అదనంగా మరో 5 మండలాలు, 234 గ్రామాలు, 1,468 వార్డుల్లో ఎన్నికలు జరగనున్నట్లు తెలిసింది. గతేడాది ఫిబ్రవరితో సర్పంచ్‌ల పదవీ కాలం ముగియగా.. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేకాధికారులు పాలనను సాగిస్తున్నారు.

## 29వ తేదీన ఒక్కరోజే 10 కోట్ల మంది రానున్న భక్తులు

ఈనెల 13వ తేదీన ప్రారంభం అయింది. మహా శివరాత్రి సందర్భంగా వచ్చే నెల 26వ తేదీతో ముగియనుంది. ఇప్పటికే కోట్లాది మంది భక్తులు గంగా, యమునా, సరస్వతి నదుల త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానాలు ఆచరించారు. అయితే ఈ 45 రోజుల మహా కుంభమేళాలో భాగంగా ఈనెల 29వ తేదీన ప్రత్యేక రోజు అని చెబుతున్నారు. మౌనీ అమావాస్య సందర్భంగా మహా కుంభమేళాకు 10 కోట్ల మంది భక్తులు రానున్నట్లు యూపీ ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తోంది. ఇందుకోసం కోట్లాది మంది భక్తులు రానున్న నేపథ్యంలో అన్ని చర్యలు చేపట్టాలని.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇక మౌనీ అమావాస్య సందర్భంగా మహా కుంభమేళాకు వచ్చే భక్తుల కోసం 150 ప్రత్యేక రైళ్లు నడిపేందుకు ప్రయాగ్‌రాజ్ రైల్వే డివిజన్ ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రయాగ్‌రాజ్‌లోని 9 స్టేషన్ల నుంచి అన్ని మార్గాల్లో ఈ స్పెషల్ రైళ్లు నడుస్తాయని అధికారులు బుధవారం వెల్లడించారు. ప్రయాణికుల సౌలభ్యం కోసం కలర్ కోడ్‌తో రైల్వే టికెట్లు, వసతి ఏర్పాట్లను కూడా సిద్ధం చేయనున్నట్లు వివరించారు.మౌనీ అమావాస్య సందర్భంగా ఇప్పటికే నడుస్తున్న రైళ్లతోపాటు అదనంగా 150 ప్రత్యేక రైళ్లను ఒకేరోజు నడపడం అసాధారణ విషయమని ప్రయాగ్‌రాజ్ రైల్వే డివిజన్ పీఆర్వో అమిత్ మాలవీయ వెల్లడించారు. మౌనీ అమావాస్య నాడు 10 కోట్లమందికి పైగా భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేయవచ్చని కుంభమేళా నిర్వాహకులు పేర్కొంటున్నారు. మరోవైపు.. యూపీ కేబినెట్ బుధవారం సమావేశం అయింది. ప్రయాగ్‌రాజ్‌లోని కుంభమేళా జరుగుతున్న ప్రాంతంలోనే సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆధ్వర్యంలో మంత్రులు సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కేబినెట్ భేటీ ముగిసిన తర్వాత మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు సీఎం మీడియాకు వెల్లడించారు. అనంతరం మంత్రివర్గ సహచరులతో కలిసి యోగి ఆదిత్యనాథ్ త్రివేణి సంగమంలో పుణ్యస్నానం చేశారు. మరోవైపు.. ఇప్పటిదాకా రికార్డు స్థాయిలో 9.25 కోట్ల మంది త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసినట్లు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెలిపారు.

## మేయర్, డిప్యూటీ మేయర్‌లపై అవిశ్వాస తీర్మానం

(మొదటి పేజీ తరువాయి)

మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తిని కలిశారు. కమిషనర్‌ను కలిసి హైదరాబాద్‌లోని ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులపై నేతలు వినతిపత్రం సమర్పించారు. జీహెచ్ఎంసీ కమిషనర్‌తో గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు భేటీ అయ్యారు. కేవలం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను మాత్రమే ఛాంబర్ లోపలకు కమిషనర్ అనుమతించారు. ఛాంబర్ బయటనే బీఆర్ఎస్ కార్పొరేటర్లు వెయిట్ చేశారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... నగరంలో ప్రజలు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రజా సమస్యలపై కమిషనర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చామన్నారు. స్ట్రీట్ లైట్స్ ఎక్కడ వెలగట్లేదు, రోడ్లు సరిగ్గా లేవు అని చెప్పారు. ÷÷-ల ఓవర్లపై నిర్మాణాలు ఆగిపోయాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది ఏ పనులు చేయకపోయినా తాము సైలెంట్‌గా ఉన్నాం.. ఇకనుంచి ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. లక్షల సంఖ్యలో రేషన్ కార్డుల అప్లికేషన్లు వచ్చాయి.. దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని తలసాని శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులకు సంబంధించిన ప్రోటోకాల్‌ను ఎందుకు పాటించడం లేదని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యేలకు చెప్పకుండానే శంకుస్థాపనలు ఎలా చేస్తున్నారని నిలదీశారు. అధికారులు తమ ఫోన్లు ఎత్తడం లేదు.. తమ నెంబర్లు బ్లాక్ చేస్తున్నారని ఆరోపించారు. వైకుంఠ ధామాల నిర్మాణాలు మధ్యలో ఆగిపోయాయని చెప్పారు. ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నా ఇన్నిరోజులు తాము ఎలాంటి ఆందోళన చేయలేదని అన్నారు. జీహెచ్ఎంసీ కౌన్సిల్‌లో తమ పార్టీ సభ్యులే మెజార్టీ సంఖ్యలో ఉన్నారు.. అయినా తమ సభ్యుల ప్రశ్నలు ఎందుకు పట్టించుకోవడం లేదని తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు.



## దిల్‌రాజ్ నివాలంలో మూడోరోజూ సోదాలు

### మహిళా అధికారి తీరుపై దిల్‌రాజు వాగ్వాదం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ప్రముఖ నిర్మాత దిల్ రాజు నివాసంలో ఆదాయపు పన్ను శాఖ ఉన్నతాధికారులు సోదాలు మూడో రోజు.. గురువారం కొనసాగాయి. డాక్యుమెంట్లు తనిఖీ చేస్తున్న మహిళా ఉన్నతాధికారితో దిల్ రాజు వాదనకు దిగారు. దీంతో సదరు మహిళా అధికారి ప్రతిస్పందించగా.. దిల్ రాజు సీరియస్‌గా అక్కడ నుంచి వేగంగా వెళ్లిపోయారు. సంక్రాంతి పండగ వేళ.. రామ్ చరణ్ హీరోగా దిల్ రాజ్ నిర్మాతగా గేమ్ చేంజర్ చిత్రం విడుదలైంది. అలాగే విక్టరీ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ హీరో హీరోయిన్లుగా తెరకెక్కినన సంక్రాంతి వస్తున్నాం చిత్రం సైతం రిలీజ్ అయింది. ఇక డిసెంబర్ తొలి వారంలో అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కిన పుష్ప 2 చిత్రం విడుదలైంది. చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకొన్నాయి. దీంతో ఆయా చిత్రాల నిర్మాతల నివాసాలు, కార్యాలయాలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు ఏక కాలంలో దాడులు నిర్వహించారు. అయితే దిల్ రాజ్ నివాసంలో తనిఖీలు ఇంకా కొనసాగుతోన్నాయి. మరోవైపు ఈ దాడుల్లో పలు కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు ప్రచారం అయితే నడుస్తోంది. అదీకాక పుష్ప 2 చిత్రం సైతం భారీ విజయాన్ని సొంతం చేసుకొంది. దీంతో మైత్రీ మూవీ మేకర్స్ చిత్ర నిర్మాతలు నివాసాల్లో సైతం ఐటీ శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆ క్రమంలో ఇటీవల విడుదలైన చిత్రాలను ఎన్ని కోట్ల రూపాయిలతో నిర్మించారు. అంత నగదు ఎక్కడి నుంచి తీసుకు వచ్చారు. ఆయా సినిమాలకు ఏ మేర లాభాలు వచ్చాయి. పన్నుల రూపంలో ఎంత చెల్లించాల్సి ఉంది.. తదితర అంశాలకు సంబంధించి ఆ యా చిత్రాల నిర్మాతలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు ప్రశ్నల వర్షం కురిపించారు.



## తెలంగాణలో రహదారుల అభివృద్ధిపై కేంద్రం ఫోకస్

### చేగుంట నుంచి దుబ్బాక మీదుగా రాజన్నసిరిసిల్లకు నేషనల్ హైవేకు ఎంపీ రఘురందన్‌రావు హామీ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో రహదారుల అభివృద్ధిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫోకస్ పెట్టాయి. ఇప్పటికే అనేక మార్గాల్లో కొత్త రహదారులు మంజూరు చేశారు. ఇప్పటికే అందుబాటులో ఉన్న పలు జాతీయ రహదారులను కూడా విస్తరిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య అత్యతం రద్దీగా ఉండే హైదరాబాద్-విజయవాడ రహదారిని 4 నుంచి 6 వరుసలుగా విస్తరించేందుకు ప్లాన్ చేస్తున్నారు. త్వరలోనే అందుకు సంబంధించిన పనులు ప్రారంభం కానున్నాయి. మరికొన్ని ప్రాంతాల మధ్య కొత్తగా రహదారులు నిర్మించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని రహదారులు నిర్మిస్తుండగా.. మరికొన్ని రోడ్లను కేంద్రం నిర్మిస్తోంది. తాజాగా తెలంగాణలో మరో నేషనల్ హైవే నిర్మాణంపై కీలక హామీ వచ్చింది. చేగుంట నుంచి దుబ్బాక మీదుగా రాజన్నసిరిసిల్ల వరకు నేషనల్ హైవే నిర్మించాలని ఎప్పట్నుంచో డిమాండ్ ఉంది. ఈ విషయంపై స్థానికులు పలుమార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వినతులు కూడా సమర్పించారు. తాజాగా.. ఆ నేషనల్ హైవేపై మెదక్ ఎంపీ రఘనందన్ రావు కీలక హామీ ఇచ్చారు. జాతీయ రహదారి నిర్మాణం విషయాన్ని కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. స్థానిక ప్రజల ఆంకాంక్షల మేరకు రోడ్డు మంజూరయ్యేలా కృషి చేస్తానని అన్నారు. దుబ్బాక డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో పలువురు ఈ విషయంపై ఎంపీకి వినతిపత్రం అందించారు. చేగుంట -%సిరిసిల్ల మధ్య నేషనల్ హైవే చేపడితే రాష్ట్రంలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన వేములవాడకు ఈజీగా చేరుకోవచ్చునని అన్నారు. వేములవాడ- హైదరాబాద్ మధ్య కూడా దూరం తగ్గుతుందని చెప్పారు. వారి వినతిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ రఘునందన్ రావు ఈ రహదారి అంశాన్ని తప్పకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. నేషనల్ హైవే మంజూరుకు తాను శాయశక్తుల కృషి చేస్తానని చెప్పారు. త్వరలోనే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి రహదారి నిర్మాణంపై చర్చిస్తానని ఎంపీ రఘునందన్ రావు హామీ ఇచ్చారు. కాగా, ఎంపీ ప్రకటనతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చాలా ఏళ్లుగా ఈ రహదారి నిర్మాణం కోసం పోరాడుతున్నామని చెప్పారు. త్వరితగతిన రహదారి మంజూరైతే.. ఈ ప్రాంతం రూపురేఖలు మారిపోతాయని అంటున్నారు.

## విస్తరిస్తున్న హైదరాబాద్ మహానగరం

### త్వరలో గ్రేటర్‌లో కలవనున్న 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ మహా నగరం విశ్వ నగరంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచంలోని టాప్ సిటీల్లో హైదరాబాద్ కూడా ఒకటిగా నిలుస్తోంది. లండన్, న్యూయార్క్ వంటి ప్రపంచస్థాయి నగరాలతో పోటీపడేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. ఇప్పటికే హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ ట్రైసిటీలు ఉండగా.. నగర విస్తరణలో భాగంగా ఫ్యూచర్ సిటీ పేరుతో ఫోర్త్ సిటీని కూడా నిర్మిస్తున్నారు. దాదాపు 20 వేల ఎకరాల్లో ఈ ఫ్యూచర్ సిటీ



రూపుదిద్దుకోనుంది. ఇక నగర విస్తరణలో భాగంగా సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకునేందుకు రెడీ అయింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని పెంచాలని భావిస్తోంది. ఔటర్ రింగు రోడ్డు వరకూ జీహెచ్ఎంసీని విస్తరణపై దృష్టిపెట్టింది. 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లనను గ్రేటర్‌లో కలపాలని భావిస్తోంది. ఈ క్రమంలో సాధ్యాసాధ్యాలపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇప్పటికే మున్సిపల్ శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా.. త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు సమచారం. జీహెచ్ఎంసీ కాకుండా ఓఆర్ఆర్ లోపల 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్ నగరంతో పోలిస్తే అభివృద్ధిలో ఇవి వెనుకబడ్డాయి. నగరం వేగంగా విస్తరిస్తున్న క్రమంలో ఓఆర్ఆర్ వరకూ ఒకేవిధంగా అభివృద్ధి చేసేందుకు వాటిని జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని రేవంత్ ప్రభుత్వం భావిస్తోంది.

## వృద్ధాప్య పెన్షన్లు ఆపడం సరికాదు : హరీశ్‌రావు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్లు ఆపడం సరికాదని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు. పెన్షన్లలో కోతలు విధించడమంటే.. వారి నోటికాడి బుక్కను లాగేసుకోవడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం నంనూరు గ్రామ పంచాయతీలో కొడుకు ఇంటి పన్ను కట్టలేదని తల్లి వృద్ధాప్య పెన్షన్‌లో కోత విధించిన ఘటనపై హరీశ్‌రావు స్పందించారు. కొడుకు ఇంటి పన్ను కట్టకుంటే, తల్లికి వచ్చే వృద్ధాప్య పింఛన్ ఆపడం అన్యాయం, అమానుషం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు, అధికారుల తీరు కుటుంబ సభ్యుల మధ్య చిచ్చు పెట్టే విధంగా ఉన్నాయి. పింఛన్ డబ్బులను కూడా ఇంటి పన్ను కింద జమ చేసుకుంటే, ఆ వృద్ధుల బతుకు బండి నడిచేది ఎట్ల? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# మీర్‌పేట హత్య కేసులో విస్తుపోయే విషయాలు

### అక్రమ సంబంధంతోనే భార్యను అడ్డు తొలగించుకునే చర్య

### గురుమూర్తి నుంచి కూపీ లాగుతున్న పోలీసులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మీర్‌పేట సంచలన హత్య కేసులో విస్తుపోయే విషయాలు బయటికొస్తున్నాయి. మరో మహిళతో అక్రమ సంబంధంతోనే భార్యను హత్య చేసి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. సెల్‌ఫోన్ ద్వారా గుట్టును బయటకు తీసే ప్రయత్నంలో పోలీసులు ఉన్నారు. గురుమూర్తి తన భార్యను చంపి.. మృతదేహాన్ని ముక్కలు చేసి ఉడికించి.. ఎముకలను రోట్లో వేసి దంచి పొడిగా చేసిన ఘటన సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. రంగారెడ్డి జిల్లా మీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తుండగా విస్మయకర విషయాలు వెలుగులోకి వచ్చినట్టు తెలుస్తోంది. దర్యాప్తులో భాగంగా నిందితుడు గురుమూర్తి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని పోలీసులు పరిశీలించారు. అందులో ఓ మహిళకు సంబంధించిన ఫొటోలను గుర్తించారు. ఆ మహిళతో సంబంధం కారణంగానే భార్యను అడ్డు తొలగించుకునేందుకు.. కడతేర్చి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుడు చెప్పిన వివరాలను బట్టి సాంకేతిక ఆధారాలను సేకరిస్తున్నారు. ఈనెల 15న గురుమూర్తి, అతని భార్య వెంకటమాధవి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఓ మహిళకు సంబంధించిన విషయంపైనే వారిద్దరి మధ్య గొడవ జరిగినట్టు తెలుస్తోంది.



వెంకటమాధవి తలపై మోది హత్య చేసిన తర్వాత మటన్ నరికే కత్తితో ముక్కలుగా నరికాడు. ఆ తర్వాత శరీర భాగాలను బకెట్‌లో వేసి వాటర్ హీటర్‌తో ఉడికించాడు. అనంతరం వాటిని రోకలితో దంచి మూటకట్టి చెరువులో పడేసినట్టు పోలీసులకు చెప్పాడు. అయితే, జి÷-లలెలగూడ చెరువులో పోలీసులకు ఎలాంటి ఆధారాలు లభించలేదు. కానీ, నిందితుడు చెప్పిన వివరాల ప్రకారం.. 15వ తేదీ హత్య చేసిన తర్వాత గురుమూర్తి రెండ్రోజుల పాటు మద్యం సేవిస్తూ ఇంట్లోనే ఉన్నట్టు పోలీసులు ఆధారాలు సేకరించారు. వెంకటమాధవి కనిపించడం లేదని ఆమె తల్లిదండ్రులకు 17వ తేదీ రాత్రి చెప్పాడు. దీంతో ఆందోళనకు గురైన ఆమె తల్లిదండ్రులు వెంటనే న్యూ వెంకటేశ్వర కాలనీకి వచ్చి సమీపంలో గాలించారు. చుట్టుపక్కల వారిని ఆరా తీశారు. ఆమె ఆచూకీ లభించకపోవడంతో గురుమూర్తిని తీసుకెళ్లి.. 18వ తేదీ మీర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణలో భాగంగా పోలీసులు గురుమూర్తి నివాసానికి వచ్చిన తర్వాత సీసీ టీవీ ఫుటేజీని పరిశీలించగా.. 14వ తేదీన వెంకటమాధవి బయటి నుంచి ఇంట్లోకి వెళ్లిన ఫుటేజీ ఉంది కానీ, ఆ తర్వాత బయటకు వెళ్లినట్టు ఆధారాలు దొరకలేదు. సాంకేతిక ఆధారాలను పరిశీలించిన తర్వాత పోలీసులు గురుమూర్తిపై అనుమానంతో అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించగా... అసలు విషయం వెలుగు చూసింది. వెంకటమాధవి శరీర భాగాలు లభ్యమైతే వారి పిల్లల డీఎన్ఏతో సరిపోల్చి సాంకేతిక ఆధారాలు సేకరించాలని చూస్తున్నారు. కానీ, గురుమూర్తి చెప్పిన ప్రాంతంలో ఇప్పటి వరకు మృతదేహం ఆనవాళ్లు లభ్యం కాకపోవడంతో ఈ కేసుకు సంబంధించి పోలీసులు ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. ఏపీలోని ప్రకాశం జిల్లా రాచర్ల మండలం జేపీ చెరువుకు చెందిన వెంకట మాధవి(35)కి అదే గ్రామానికి చెందిన పుట్ట గురుమూర్తి(39)తో 13 ఏళ్ల కిందట వివాహమైంది. వీరికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. గురుమూర్తి ఆర్మీలో పనిచేసి పదవీ విరమణ చేసి ప్రస్తుతం డీఆర్‌డీవోలో కాంట్రాక్టు భద్రతా సిబ్బందిగా పనిచేస్తున్నాడు. రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం జిల్లెలగూడ న్యూ వెంకటేశ్వరనగర్ కాలనీలో అద్దె ఇంట్లో నివాసముంటున్నాడు.

# కాంగ్రెస్‌లో ముసలం

**పటాన్‌చెరులో రోడ్డున పడ్డ కాంగ్రెస్ నాయకులు..చిచ్చురేపిన మహిపాల్ కామెంట్స్**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ కాంగ్రెస్‌లో ముసలం మొదలైంది. పటాన్ చెరు కాంగ్రెస్ నేతలు రోడ్డున పడి కొట్టుకున్నారు. ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఓ వర్గం రోడ్డు ఎక్కి సేవ్ కాంగ్రెస్ అంటూ నినాదాలు అందుకుంది. పాత కొత్త కాంగ్రెస్ నేతల మధ్య పొసగడం లేదని అధినాయక్వం కలుగుజేసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పటాన్ చెరు నియోజకవర్గం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేసిన కామెంట్స్ కాంగ్రెస్ చిచ్చు పెట్టాయి. ఎప్పటి నుంచో కాంగ్రెస్‌లో ఉన్న నేతలకు వ్యతిరేకంగా విమర్శలు చేయడం ప్రస్తుతం వివాదానికి కారణమైంది. ఆయన కామెంట్స్‌కు వ్యతిరేకంగా ప్రత్యర్థులు ధర్నాలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చి తమపై పెత్తనం చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారినప్పటి నుంచి పాత కాంగ్రెస్ నేతలపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు. అనేక రకాలుగా వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి అదే స్థాయిలో ఎమ్మెల్యే వర్గం నుంచి కూడా విమర్శలు వచ్చాయి. ఎమ్మెల్యేగా తన పనులకు అడ్డంకిగా మారుతున్నారని మండిపడ్డారు. ఈ క్రమంలోనే ఇరు వర్గాల మధ్య వివాదం మరింత ముదిరింది. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఆయనపై పోటీ చేసి ఓడిపోయిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్‌కి అసలు పడటం లేదు. బీఆర్ఎస్‌లో తిరుగాబుట జెండా ఎగరేసి కాంగ్రెస్‌కు అనుకూలంగా మారినప్పటి నుంచి మహిపాల్ రెడ్డి పెత్తనం ఎక్కువైపోయిందని శ్రీనివాస్ గౌడ్ వర్గీయులు దుమ్మెత్తి పోస్తున్నారు. వీళ్లకు తోడు నీలం మధు కూడా వంతపాడుతున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నన్ని రోజులు వేధించారని ఇప్పుడు అదే పంథా సాగిస్తున్నారని మండిపడుతున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేగా చెప్పుకొని మహిపాల్ రెడ్డి ఆఫీస్‌లో సీఎం ఫొటో లేదని ఇంకా కేసీఆర్ ఫొటో ఉందని ఆరోపించారు కాట శ్రీనివాస్ వర్గీయులు. ఆయన కార్యాలయంలోకి వెళ్లి కేసీఆర్ ఫొటో తీసేసి రేవంత్ ఫొటో పెట్టారు. ఈ టైంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. మరికొందరు ఫర్నీచర్‌ను కూడా రోడ్డుపైకి తీసుకొచ్చి ధ్వంసం చేశారు. పటాన్ చెరు కాంగ్రెస్‌లో జరుగుతున్న రగడపై అధినాయకత్వం జోక్యం చేసుకోవాలని శ్రీనివాస్, నీలం మధు వర్గీయులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కొత్తరేషన్‌కార్డులతో 40 లక్షల మందికి లబ్ధి : ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ప్రస్తుతం తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతోంది. అయితే ఇప్పటికే అప్లై చేసుకున్న వారికి సంబంధించి రేషన్ కార్డు అర్హత కలిగిన వారి జాబితాను ప్రభుత్వం విడుదల చేసింది. అయితే దరఖాస్తు చేసుకున్న జాబితాలో పేరు లేని వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే గ్రామ సభలు నిర్వహిస్తున్న ప్రభుత్వం.. రేషన్ కార్డు జాబితాలో పేరు లేని వారు ఈ గ్రామసభల్లో మరోసారి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు, ప్రభుత్వం సూచిస్తోంది. దీంతో గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే వారి సంఖ్య భారీగా పెరుగుతోంది. అయితే రేషన్ కార్డుల కోసం రాష్ట్రవ్యాప్తంగా అనేక గ్రామ సభల్లో తీవ్ర గందరగోళం, ఆందోళనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం.. 10 ఏళ్ల పాటు రేషన్ కార్డుల జారీపై దృష్టి పెట్టలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రాష్ట్రంలో 40 లక్షల మందికి లబ్ధి చేకూర్చేలా కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తోందని చెప్పారు.

## సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన

**డ్రైపోర్టు నిర్మించి మచిలీపట్నం అనుసంధానం చేయాలని నిర్ణయం**

హైదరాబాద్,జనవరి23(ఆర్ఎన్ఎ):తెలంగాణకు భారీగా పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా దావోస్ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం, అధికారుల బృందం.. అక్కడి పారిశ్రామిక వేత్తలను ఆకర్షించే పనిలో పడింది. ఈ క్రమంలోనే దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరం, సీఐఐ, హీరో మోటార్ కార్ప్ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ క్రమంలోనే రవాణా రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు బిజినెస్‌మెన్‌లు ముందుకు రావాలని కోరారు. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ స్థాయి అత్యున్నత ప్రమాణాలతో అభివృద్ధి చేయాలనే తమ రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఇప్పటికే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌ను.. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన, పర్యావరణ అనుకూల నగరంగా మార్చేందుకు అందరు కలిసి కృషి చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో డ్రైపోర్టును నిర్మిస్తామని దావోస్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ డ్రైపోర్టు నిర్మాణంతో తెలంగాణను వేర్‌హౌజ్ హబ్‌గా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. తెలంగాణకు తీరప్రాంతం లేని లోటును పూడ్చేందుకు.. కొత్తగా డ్రై పోర్టును నిర్మించి.. సమీపంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నం పోర్టుకు ప్రత్యేకంగా రోడ్డు, రైలు మార్గాలతో దాన్ని అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు.

## ఏకపక్షంగా కూల్చివేతలు మంచివికావు : దానం నాగేందర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ నగరంలో ఫుట్‌పాత్‌లు ఆక్రమించి చిరువ్యాపారులు ఏర్పాటు చేసుకున్న షెడ్లను కూల్చివేతలపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మరోసారి స్పందించారు. కూల్చివేతలపై అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మీడియాతో మాట్లాడిన దానం.. పేద ప్రజల జీవనాధారాన్ని అధికారులు ధ్వంసం చేస్తున్నారని ఫైరయ్యారు. నిజంగా రోడ్లకు ఇబ్బంది ఉన్న చోట్ల కూల్చివేతలు చేపడితే ఎటువంటి నష్టం లేదని అన్నారు. కానీ అధికారులు అడ్డగోలుగా కూల్చివేతలు చేపడుతున్నారన్నారు. ఈ కూల్చివేతల విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. చిరు వ్యాపారులు పొట్టకూటి కోసం షెడ్లు ఏర్పాటు చేసకుంటే వాటిని కూల్చేయటం దుర్మార్గం అన్నారు. వాటిని కూల్చేస్తే వారికి బతుకుదెరువు ఏంటని ప్రశ్నించారు. రేవంత్ సీఎం అయిన తొలినాళ్లలో ఐటీసీ కోహినూర్ వద్ద కుమారి ఆంటీకి కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైందని చెప్పారు. సీఎం రేవంత్ జోక్యం చేసుకొని ఆమె జోలికి వెళ్లొద్దని చెప్పినట్లు గుర్తు చేశారు. కుమారి ఆంటీ లాగే ఇతర వ్యాపారుల జోలికి వెళ్లొద్దని దానం కోరారు. ఒకవేళ పాలసీ కింద కూల్చివేతలు చేపడితే.. ముందు పాతబస్తీలో కూల్చివేతలు చేపట్టాలన్నారు.

## ఎడిటోరియల్




# హెచ్1బీ వీసాల విస్తరణపై భిన్నాభిప్రాయాలు

### చట్టబద్ధమైన వలసలకు మస్క్, వివేక్ రామస్వామి మద్దతు

### వ్యతిరేకిస్తున్న రిపబ్లికన్ పార్టీ నేత నిక్కీ హేలీ

హెచ్1బీ వీసాల విస్తరణపై డొనాల్డ్ ట్రంప్ పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్, భారతీయ అమెరికన్ వ్యాపారవేత్త వివేక్ రామస్వామి చట్టబద్ధమైన వలసలకు మద్దతు ఇస్తుంటే ఇతర నేతలు మాత్రం అమెరికా ఫస్ట్ విధానానికి కట్టుబడి ఉన్నారు. ఈ క్రమంలోనే తాజాగా దీనిపై అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. తనకు రెండు వైపుల వాదనలూ నచ్చాయన్నారు. అయితే, సమర్థవంతమైన ప్రజలు అమెరికాలోకి రావాలని తాను కోరుకుంటున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ మేరకు వైట్‌హౌస్‌లో ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. 'ఈ అంశంపై నాకు రెండు వైపుల వాదనలూ నచ్చాయి. సమర్థవంతులైన వ్యక్తులు మన దేశంలోకి రావడాన్ని నేనూ ఇష్టపడతాను. కేవలం ఇంజనీర్ల గురించి మాత్రమే నేను మాట్లడటం లేదు. అన్ని స్థాయిల వ్యక్తులను దృష్టిలో ఉంచుకొని ఈ మాట చెబుతున్నా. దేశ వ్యాపారాలను విస్తరింపచేసేందుకు మాకు సమర్థవంతమైన, నైపుణ్యం కలిగిన వ్యక్తులు కావాలి. అది హెచ్1బీ వీసాతో సాధ్యమవుతుంది. అందుకే నేను రెండు వాదనలనూ సమర్థిస్తున్నా' అని ట్రంప్ పేర్కొన్నారు. అర్హత కలిగిన సాంకేతిక నిపుణులు అమెరికాకు వచ్చేందుకు హెచ్1బీ వీసా ఉపయోగ పడుతోందని ఎలాన్ మస్క్, వివేక్ రామస్వామి పేర్కొన్నారు. అయితే, ఈ విషయంపై రిపబ్లికన్ పార్టీకి చెందిన నిక్కీ హేలీ భిన్నమైన వాదనను వినిపించారు. 'నేను సౌత్ కరోలినా గవర్నర్‌గా పనిచేసిన సమయంలో నిరుద్యోగిత రేటు 11 శాతం నుంచి 4 శాతానికి పడిపోయింది. విదేశీ ఉద్యోగులను కాకుండా పెట్టుబడులను మాత్రమే ఆహ్వానించాం కాబట్టే అది సాధ్యమైంది. కొత్త ఉద్యోగాల కోసం ప్రజలకు శిక్షణ ఇవ్వడం వల్ల వారు ఇప్పుడు విమానాలు, ఆటోమొబైల్స్ తయారీలో రాణిస్తున్నారు. సాంకేతిక రంగాన్ని బలోపేతం చేయాలని భావిస్తే ముందు విద్యారంగంపై దృష్టిసారించాలి. అంతేకానీ అమెరికన్లను తక్కువ అంచనా వేయొద్దు' అని స్పష్టంగా తన అభిప్రాయాన్ని వినిపించారు.ప్రత్యేక నిపుణులైన విదేశీయులను మరింత తేలిగ్గా నియమించుకొనేందుకు అమెరికా కంపెనీలకు అవకాశం కల్పిస్తూ మాజీ అధ్యక్షుడు జో బైడెన్ కార్యవర్గం పలు నిబంధనల్లో మార్పులు చేసింది. దీంతోపాటు సులువుగా ఎఫ్-1 విద్యార్థి వీసాలను హెచ్-1బీ వీసాలుగా మార్చుకొనే అవకాశం కల్పించింది. ఇది లక్షల మంది భారతీయ వృత్తి నిపుణులకు ప్రయోజనం కల్పించనుంది. ఈ వీసా నాన్ ఇమిగ్రెంట్ కేటగిరీలోకి వస్తుంది. టెక్నాలజీ కంపెనీలు విదేశీ వృత్తి నిపుణులను దీని సాయంతో నియమించుకుంటున్నాయి. ముఖ్యంగా భారత్, చైనా దేశాలు ఈ వీసా నుంచి చాలా ప్రయోజనం పొందుతున్నాయి.

# జన్మతః పౌరసత్వం రద్దు వ్యవహారం

### ట్రంప్ నిర్ణయంపై పలు రాష్ట్రాలు వ్యతిరేకం

### ఉమ్మడిగా కోర్టుల్లో సవాల్ చేసిన 22 రష్ట్రాలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారం చేపట్టిన మొదటిరోజే పలు కీలక ఉత్తర్వులు జారీచేశారు. అయితే ఇందులో పౌరసత్వంపై చేసిన ఉత్తర్వులను పలు రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. ట్రంప్ చెప్పినట్టుగానే వలసలను కట్టడి చేసే దిశగా కఠినంగా వ్యవహరిస్తున్నారు. అందులో జన్మతః వచ్చే పౌరసత్వం రద్దు కూడా ఒకటి. దీనిపై డెమోక్రటిక్ పార్టీ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. వారి పాలనలో ఉన్న 22 రాష్ట్రాలు ఈ నిర్ణయాన్ని న్యాయ స్థానాల్లో సవాల్ చేశాయి. 22 రాష్ట్రాలు కలిసి రెండు వేర్వేరు వ్యాజ్యాలు దాఖలు చేశాయి. అధ్యక్షుడి నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని కాలిఫోర్నియా అటార్నీ జనరల్ వెల్లడించారు. ఈ ఉత్తర్వులు అమల్లోకి రాకుండా వెంటనే నిలిపివేయాలని తమ వ్యాజ్యంలో కోర్టును కోరారు. సరైన పత్రాల్లేకుండా అమెరికాలో నివసిస్తున్న వారు దాదాపు 1.40 కోట్లమంది ఉంటారని అంచనా. వీరిలో భారతీయుల సంఖ్య సుమారు 7.25 లక్షలు. మెక్సికో, సాల్వెడార్ ప్రజల తర్వాత ఎక్కువగా ఉన్నది మన వారే. ఎన్నికల ప్రచారం నుంచి ఇలాంటివారి విషయంలో పదేపదే తన వైఖరిని ట్రంప్ వెల్లడించారు. బాధ్యతలు చేపట్టాక స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా పౌరసత్వాన్ని అందించే చట్టాన్ని ట్రంప్ రద్దు చేశారు. ఆ దేశ రాజ్యాంగంలో 14వ సవరణ ప్రకారం పిల్లలకు ఈ హక్కు సంక్రమిస్తుంది. దీనిపై ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. ఆ దేశ జనాభాలో సుమారు 50 లక్షల (1.47 శాతం) మంది భారతీయులున్నారు. వీరిలో మూడోవంతు మంది అమెరికాలో పుట్టినవారే. మిగిలిన వారంతా వలసదారులు. న్యాయపరంగా ఎలాంటి అవరోధం లేకపోతే.. సంతకం చేసిన 30 రోజుల్లో ఈ ఉత్తర్వు అమల్లోకి వస్తుంది.

# విపక్షాల ఐక్యత ఓ ఎండమావి !



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బహుశా తొలిసారిగా ఆప నేత అరవంఇద్ కేజ్రీవాల్‌కు ప్రతిష్టాత్మకం కాబోతు న్నాయి. పార్టీ నేతలతంతా జైలుకు వెళ్లి రాడం,. కేజ్రీవాల్ సిఎంగా తప్పుకోవడం వంటి పరిణామాల మధ్య ఎన్నికలు వచ్చే నెలలో జరుగబోతున్నాయి. అయితే అటు బిజెపి కూడా ఈ ఎన్నికలను ప్రతిష్టగా తీసుకుంది. ఎప్పుడూ లేని విధంగా వరాల జల్లుతో మేనిఫెస్టో విడుదల చేసింది. ఉచిత పథకాలకు తానేమీ తీసిపోనని చెప్పుకుంది. కానీ ఏ ఒక్కరూ ఢిల్లీ కాలుష్యంపై మాట్లాడడంలేదు. కేవలం ఉచిత పథకాలకే పరిమితం కావడం గమనార్హం. అయితే దేశరాజధాని కావడంతో మోడీ కూడా ఈ ఎన్నికలను ప్రతిష్మాత్మకం గా తీసుకున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ముక్కోణపు పోటీ జరుగుతోంది. ఢిల్లీలో అధికారానికి దూరంగా ఉంటూ వస్తున్న బిజెపి ఈసారి ఎట్లాగైనా అధికారం చేపట్టాలని పట్టుదలగా ఉంది. పదేళ్ల ఆప్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న ప్రభుత్వ వ్యతిరేకత అందుకు అనుకూలం కాగలదని ఆశిస్తున్నది. మొహల్లా క్లినిక్‌లు, కార్పొరేట్ స్థాయిలో మున్సిపల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలలో కొంతమేరకు కేజ్రీవాల్ దేశంలో మరే ఇతర ముఖ్యమంత్రి సాధింపలేని పాలనా విజయాలు సాధించినా గెలుపుకోసం అవి మాత్రమే సరిపోవు. ప్రపంచం లోనే అత్యంత కాలుష్యమైన, అపరిశుభ్రమైన దేశరాజధానిగా నేడు ఢిల్లీ అప్రతిష్ఠకు గురవుతున్నది. ప్రధాని నరేంద్ర మోడీ చెబుతున్నట్లు మరో మూడేళ్లలో భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగినా, 2047 నాటికి 'వికసిత్ భారత్'గా అభివృద్ధి చెందినా ఇటువంటి రాజధాని నగరంతో అంతర్జాతీయంగా భారత్ సగర్వంగా నిలబడలేదు. ఒక వంక మురికి కాలువగా మారిపోయిన యమునా నది, ఇంకోవైపు ఎటుచూసినా కనిపించే వ్యర్థపదార్థాలు, ఇవికాకుండా కాలుష్యానికి కారనం అవుతున్నాయి. ఇవన్నీ కలిసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థత, వైఫల్యాలు ప్రజల ముందు నిలుస్తున్నాయి. అవినీతి వ్యతిరేక ఉద్యమం నుండి ప్రజాజీవనం ప్రారంభించిన కేజీవ్రాల్ స్వయంగా అవినీతి కేసులో జైలుకు వెళ్లిరావడం, ఆయన సహచరులు అనేకమంది వెళ్లడం కూడా ఆ పార్టీని ఆత్మరక్షణలో పడేస్తున్నాయి. ఆ కేసులు అన్ని రాజకీయ కక్షసాధింపుగా నమోదు చేసినవి అని చెబుతున్నా, ఆ కేసులు ఏవీ న్యాయస్థానాల ముందు నిలబడే అవకాశాలు లేకపోయినా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అందుకనే తన రాజకీయ జీవనంలో పెనుసవాల్‌ను ఇప్పుడు ఆయన ఎదుర్కొంటున్నారు. మరోవంక బలమైన స్థానిక నాయకత్వం లేకపోవడంతో 2014 నుండి వరుసగా మొత్తం 7 లోక్‌సభ సీట్లను గెల్చుకుంటున్నప్పటికీ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌కు మొదటిసారిగా ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో సైతం పరాజయం తప్పలేదు. 'శేష్ మహల్' గురించి కొంతమేరకు కేజీవ్రాల్‌ను ఇరకాటంలో పడవేసిన బంగారు పూత పూసిన టాయిలెట్ ఫిట్టింగ్‌లు, స్విమ్మింగ్ పూల్ వంటి అద్భుతమైన ప్రచారాలు వివరాలు అవాస్తవమని వెల్లడి కావడంతో వెంటనే బిజెపి తమ ప్రచారాన్ని మార్చివేశారు. అంతేగాని, ఢిల్లీ రూపురేఖల ను తాము ఏ విధంగా మార్చగలమో చెప్పే ప్రయత్నం చేయడం లేదు. గతంలో యుపిఎ హయాంలో ఢిల్లీకి ఇతర రాష్ట్రాల మాదిరిగా పూర్తి రాష్ట్రస్థాయి అధికారాలు ఇవ్వాలని ఆందోళనలు జరిపిన బిజెపి గత పదేళ్లుగా ఢిల్లీ ముఖ్యమంత్రి అధికారాలను గణనీయంగా తగ్గించి వేసింది. పేరుకు రాష్ట్ర ప్రభుత్వమే అయినప్పటికీ ఓ మున్సిపల్ కార్పొరేషన్ మాదిరిగా ఢిల్లీ ప్రభుత్వాన్ని కేంద్రంలోని బిజెపి మార్చివేసింది. మరోవంక జమ్మూకశ్మీర్‌కు త్వరలో రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని స్వయంగా ప్రధాని మోడీ హామీ ఇచ్చి ఏళ్ళుగడుస్తున్నా ఆ దిశలో ఎటువంటి చర్యలకు పాల్పడటం లేదు. దానితో ఢిల్లీ ప్రభుత్వంలో గణనీయ మార్పులను తీసుకురాగలమనే భరోసాను ప్రజలలో బిజెపి కలిగించలేకపోతున్నది. ఢిల్లీ తీవ్రమైన నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న సమయంలో పొరుగున ఉన్న హర్యానాలోని బిజెపి ప్రభుత్వం సహకరించే విధంగా కేంద్రం ఎటువంటి చొరవ తీసుకోలేకపోయింది. ఢిల్లీలోని దళితుల మద్దతు పొందటం బిజెపికి ఓ పరాజయం తప్పడం లేదు. మీడియాలో సంచలనాలు సృష్టించే నాయకులపై ఆధారపడుతుంది. కానీ ఆప్ మాదిరిగా క్షేత్రస్థాయిలో జనం మధ్యలో పనిచేసే నాయకులను ప్రోత్సహించడం లేదు. దానితో సవాల్‌గా మారే సూచనలు కనిపిస్తున్నాయి. వాస్తవానికి కేజీవ్రాల్‌తో సమానంగా ప్రజాదరణ గల నాయకులు ఎవ్వరూ బిజెపిలో లేరు. అందుకనే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించేందుకు బిజెపి వెనకాడు తుంది. పైగా పలు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుండానే గెలుపొంది, ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం, ప్రజాదరణతో సంబంధం లేకుండా ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తున్న బిజెపి ఢిల్లీలో సైతం కేవలం ప్రధాని మోడీ ప్రజాకర్షణపైననే ఆధారపడుతుంది. అయితే గత ఏడాది లోక్‌సభ ఎన్నికల సమయం నుండి ఓటర్లను ఆకర్షించడంతో మోడీకి సైతం పరిమితులున్నాయని స్పష్టం కావడం బిజెపికి ప్రమాద సంకేతాలను సూచిస్తున్నది. ముఖ్యంగా ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఉపాధి అవకాశాలు సన్నగిల్లడం వంటి అంశాలు బిజెపి నుండి యువతను, మధ్యతరగతి ప్రజలను దూరం చేస్తుంది. అందుకనే ఢిల్లీ ఎన్నికలు బిజెపి నాయకత్వంపై అగ్నిపరీక్షగా మారాయి. ఈ ఎన్నికలలో గెలుపొందితే జాతీయ స్థాయిలో బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్‌తో సంబంధం లేకుండా కేజీవ్రాల్, అఖిలేష్, మమతా బెనర్జీ వంటి వారు కలిసి బలమైన ప్రత్యామ్నాయం అందించే ప్రయత్నం చేసే అవకాశం ఉంటుంది. బిజెపికి సైతం జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ కాకుండా మరో నాయకుడు మోడీకి పోటీగా ఎదగడం ఇష్టం లేదు. అందుకనే కేజీవ్రాల్‌ను ఓడించడం ఆ పార్టీకి చాలా అవసరంగా ఉంది. ఢిల్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ఓ రకంగా ఏకాకిగా పోటీ చేస్తున్నది. ప్రతిపక్షాలు ఆప్ పట్ల సానుకూలత వ్యక్తం చేయడం రాబోయే రోజులలో జాతీయ స్థాయిలో ఆ పార్టీ మరింత ఏకాకిగా మారే సంకేతాలను అందిస్తున్నది.

# ట్రంపరితనంతో...లాభమెంత..నష్టమెంత?

ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు కొందరికి నచ్చకపోవచ్చు...కానీ అమెరికన్లకు మాత్రం నచ్చి తీరుతుంది. అమెరికా ఫస్ట్ అన్న ఆయన నినాదం బాగా ప్రాచుర్యం పొందింది. ఏ పాలకుడైనా తమ దేశ ప్రయోజనా లను మాత్రమే చూస్తారు. అందుకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకుంటారు. ట్రంప్ కూడా ఇప్పుడు అదేవిధమైన విధానాలతో ముందుకు సాగుతున్నారు. కాకపోతే అమెరికాపై చాలామంది ఆధారపడి బతుకుతున్నందున వారికి ఇవి నచ్చకపోవచ్చు. ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ పిల్లలను కని, వారిని అమెరికా పౌరులు చేస్తామంటే ఎవ్వరికైనా మండుతుంది. ట్రంప్‌కు అక్కడే మండింది. అందుకే జన్మతః పౌరసత్వాన్ని రద్దు చేశారు. ఉద్యోగాలు కూడా స్థానికులకే ఇవ్వాలన్నది ఆయన మొదటినుంచి పట్టుబడుతున్న వ్యవహారమే. హెచ్-1 వీసాల విషయంలోనూ ముఖ్యంగా భారతీయుల్లో ఆందోళన నెలకొంది. మాకు దక్కాల్సిన ఉద్యోగాలను ఎగరేసుకుని పోతున్నారని అమెరికన్లు ఎప్పటి నుంచే గగ్గోలు పెడుతున్నారు. ఇవన్నీ కూడా ట్రంపం ఎన్నికల ప్రచారంలో బాగా ప్రాచుర్యం పొందినవే. అమెరికాకు అనుగుణంగా ట్రంప నిర్ణయాలు తీసుకుంటున్నారు. వీటిని తప్పుపట్టాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఇవి మనకు అనుకూలంగా లేవు కనక మనం బధపడుతున్నారు. అమెరికా ఫస్ట్ అన్న ఆయన నినాదం మేరకు నిర్ణయాలు ఉంటాయని తెలియచేస్తున్నారు. అలా అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసీ చేయగానే ట్రంప్ తను గతంలో ప్రకటించిన మేరకు నిర్ణయాలు తీసుకోవడం మొదలుపెట్టారు. అందులో ఒకటి- పారిస్ ఒప్పందం నుంచి మళ్లీ బయటకు రావడం. పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడతానంటూ తొలిరోజు ప్రసంగంలో దేశ ప్రజలకు హామీ ఇచ్చిన ట్రంప్.. భూతాపానికి ముకుతాడు వేసేందుకు 190కి పైగా దేశాలు ఒక్కతాటిపైకి వచ్చి కుదుర్చుకున్న ఒడంబడికనుంచి వైదొలగడంమిగతా ప్రపంచ దేశాలకు నచ్చలేదు. అందుకే అమెరికాకు తొలిసారి అధ్యక్షుడయ్యాక ట్రంప్ ఈ ఒప్పందంనుంచి వైదొలగడంతో ప్రపంచ దేశాలన్నీ ఆందోళన వెలిబుచ్చాయి. దూకుడుతనానికీ, దుందుడుకు స్వభావానికి డొనాల్డ్ ట్రంప్ పెట్టింది పేరు. అలా ఉండటమే తనకు రెండోసారి అధ్యక్ష పదవిని కట్టబెట్టిందని ఆయన ప్రగాఢంగా విశ్వసిస్తారు. కీలకమైన పారిస్ ఒప్పందం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకున్న బైడెన్, తాను అధికారంలోకి వచ్చాక 2021లో మళ్లీ ఒప్పందంలో అమెరికాను చేర్చారు. తాను పట్టిన కుందేటికి మూడేకాళ్లు అని నిర్ద్వంద్వంగా, నిస్సంకోచంగా వాదించే ట్రంప్ మళ్లీ అధ్యక్షుడు కాగానే ఈ ఒప్పందాన్ని కాలరాచేందుకు ఉద్యుక్తుడయ్యారు. అంతేకాదు, కొవిడ్ వ్యాప్తి సమయంలో బాధ్యతారహితంగా ప్రవర్తించిందనే ఆగ్రహంతో ప్రపంచ ఆరోగ్య సంస్థనుంచి కూడా వైదొలగుతూ ఆయన నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనివల్ల అమెరికాకు వచ్చే లాభం ఎంతన్నది ఆయన చేస్తున్న వాదనగా ఉంది. కృత్రిమ మేధ విస్తరిస్తే మనవాళి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్న ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని, బైడెన్ ప్రభుత్వం దీని విస్తరణపై విధించిన ఆంక్షలను తాజాగా ట్రంప్ తొలగించారు. కీలకమైన అంశాలపై లోతైన అధ్యయనం, విస్తృతమైన చర్చలు.. ఏవీ లేకుండా వచ్చీరాగానే కార్యనిర్వాహక ఆదేశాలు జారీ చేయడం ఆయన తొందరపాటుకు నిదర్శనమనే చెప్పాలి. పదవిలోకి రాకముందే హమాస్- ఇజ్రాయెల్ యుద్ధానికి ముగింపు పలికారనే ఘనతను ట్రంప్ దక్కించుకున్నారు. ఆయన హెచ్చరికలవల్లే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ దిగి వచ్చారని విశ్వసించేవారు ఎంతోమంది ఉన్నారు. రష్యా -ఉక్రెయిన్ యుద్ధానికి కూడా ట్రంప్ చరమాంకం పలుకుతారని ఆయన అనుయాయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు యుద్ధ విరమణకు కృషి చేస్తూ, మరోవైపు గ్రీన్‌లాండ్‌నూ, పనామా కాలువనూ స్వాధీనం చేసుకుంటామంటూ తొలిరోజే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన ట్రంప్ మనస్తత్వాన్ని ఎలా అర్థం చేసుకోవాలి అనేది ఇక్కడ ప్రశ్న. తొలిసారి మాదిరిగానే ఈసారి కూడా ట్రంప్ ప్రసంగం దూకుడుగా, తన మద్దతుదారులు, దేశప్రజలలో ఉత్సాహం నింపేదిగా సాగింది. 'అమెరికాకు స్వర్ణయుగం మొదలైంది. మునుపెన్నడూ లేనంత దృఢమైన, పటిష్ఠమైన, అసాధారణమైన దేశంగా అమెరికాను తీర్చిదిద్దుతా'నంటూ ఆయన అభిమానుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. మొదటిసారికంటే ఈ తడవ మరింత శక్తిమంతమైన నేతగా ట్రంప్ నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ప్రతినిధుల సభలోనూ, సెనేట్‌లోనూ మెజారిటీ బలం రిపబ్లికన్ పార్టీదే కావడం ఇందుకు కారణం. భారత్,అమెరికా ద్వైపాక్షిక సంబంధాల విషయానికొస్తే మోడీ- జో బైడెన్ హయాంలో ఇరుదేశాల మధ్య బంధం మున్నెన్నడూ లేనంతగా బలోపేతమైందనేది జగద్విదితం. శత్రువుకు శత్రువు మనకు మిత్రుడన్న నానుడిని నిజం చేస్తూ ఇరు దేశాలకూ పక్కలో బ్లలెంలా మారిన చైనా.. ఈ రెండు దేశాల మధ్య స్నేహసంబంధాలు బలపడటానికి కారణమైంది.




అమెరికా ఉత్పత్తులపై భారత్ భారీ సుంకాలు విధిస్తోందని అంటూ ఇప్పటికే పలు సందర్భాల్లో ఆగ్రహం వ్యక్తం చేసిన ట్రంప్, భారత్ ఉత్పత్తులపైనా అదే విధంగా సుంకాలు విధించే అవకాశం ఉండవచ్చు. అంతమాత్రానికే, ఇరు దేశాల మధ్య సంబంధాలు బలహీన పడతాయని భావించరాదు. ట్రంప్ విదేశాంగ విధానంలో కొంత గందరగోళం ఉంటుందన్నది విస్పష్టం. అమెరికాకు ప్రత్యామ్నాయ ఆర్థిక శక్తిగా ఎదిగుతున్న చైనా మెడలు వంచడం అనుకున్నంత సులభమేమీ కాదు. ఏదేమైనా ఎవరి విధానాలు వారివి. వారికి అనుగుణంగానే ఇతర దేశాలు నడుచుకోవాలి. అవి మనకు ఉపయోగమా కాదా అన్నది ముఖ్యం కాదు. అక్కడి చట్టాలు, పరిస్థితులకు అనుగుణంగా మనం నడుచుకోగలమా లేదా అన్నదే ముఖ్యం.

క్రైమ్ THE మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 24-1-2025


# ప్రజాస్వామ్యానికి ఎన్నికలే మూలం




## ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు

**వాజేడు, జనవరి 23, క్రైమ్ మిర్రర్ న్యూస్:** ప్రజాస్వామ్యానికి ఎన్నికలే మూలం అని వాజేడు మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు అన్నారు. జనవరి 25న జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని దృష్టిలో ఉంచుకొని వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులచే స్థానిక సంస్థల్లో ఎన్నికలు జరిగే విధానాన్ని తెలిపేందుకు (విద్యార్థుల చేత మాక్ పోలింగ్) నిర్వహించే కార్యక్రమంలో ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు గురువారం పాల్గొని మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఎన్నికలే మూలం అని, దేశంలో ప్రజా ప్రతినిధులను ఎన్నికల ద్వారా ఎన్నుకుంటారని, ఎన్నిక విధానం మాత్రం పరిధిని బట్టి మారుతుందని, మూడు రోజులు జరిగే ఈ మాక్ పోలింగ్ కార్యక్రమంలో నోటిఫికేషన్ విడుదల, నామినేషన్ ప్రక్రియ, నామినేషన్ ఉపసంహరణ, ఎన్నికలు, ఎన్నికల ఫలితాలు అనే అంచెలుగా జరుగుతుందని విద్యార్థులకు తెలియజేసి పాఠశాలలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. విద్యార్థులు మాక్ పోలింగ్ లో పాల్గొని భవిష్యత్తులో సమాజం మెచ్చే ప్రజా ప్రతినిధులుగా మారాలని, ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలలో ఉన్న అంశాలను అనుభవపూర్వకంగా తెలియపరుస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు పోరిక స్వరూప్ సింగ్, ఉపాధ్యాయులు మల్లయ్య, ఆనంద్, రవి, శ్రీకాంత్, కుమార్ బాబు, ప్రభాకర్, రాజేష్, వశ్య, అమ్మాజీ రాణి, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పట్లోల్ల సబితా ఇంద్రారెడ్డి. 16వ డివిజన్ లో సాయి సామ్రాట్ నగర్ కాలనీలో 40 లక్షల నిధులతో చేపట్టే భూగర్భ డ్రైనేజీ అవుట్ లెట్ పైప్ లైన్ పనులకు, కమ్యునిటి హాల్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ దుర్గా దీప్లాల్ చౌహాన్, డిప్యూటి మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, జిల్లెలగూడ మాజీ ఎంపిటిసి ఎనుగుల అనిత అనిల్ కుమార్ యాదవ్, కార్పొరేటర్లు ఉయ్యాల నవీన్ గౌడ్, ధనలక్ష్మి రాజ్ కుమార్, సిద్ధల పద్మ అంజయ్య, సిద్దాల లావణ్య బీరప్ప, కోఆప్షన్ సభ్యులు పల్లేజంగయ్య గౌడ్, టెంపుల్ డైరెక్టర్లు మేకల యాదగిరి, జ్ఞానేశ్వర్ చారి, యాదగిరి ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ జంతువుల కొరకు విద్యుత్ తీగలు అమరిస్తే కఠిన చర్యలు

## పేరూరు ఎస్ఐ కృష్ణ ప్రసాద్



**వాజేడు, జనవరి 23, క్రైమ్ మిర్రర్ న్యూస్:** పోలీస్ శాఖ ఉన్నతాధికారుల సూచనల మేరకు వాజేడు మండలంలోని పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోగల భువనపల్లి గ్రామస్థులతో ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ గురువారం సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ అటవీ జంతువులను వేటాడే ఉద్దేశంతో కరెంట్ తీగలను అమర్చడం వలన జరిగే ప్రమాదాల గురించి గ్రామస్తులకు తగు సూచనలు చేశారు. విద్యుత్ తీగలను అమర్చి అటవీ జంతువులను వేటాడే ఉద్దేశంతో కాని, పంట చేన్లను కాపాడుకొనే ఉదేశ్యముతో కాని ఎవరైనా కరెంట్ తీగలను అమర్చినట్లయితే వారి మీద చట్టపరమైన కఠిన చర్యలను తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్న మల్టీజోన్ -2 ఐజిపి సత్యనారాయణ...!

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ప్రభుత్వం సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు కొనసాగుతున్న నేపథ్యంలో గురువారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం హక్కింపేట గ్రామంలో రాష్ట్ర డీజీపీ జితేందర్ ఆదేశాల మేరకు మల్టిజోన్-2 ఐజిపీ సత్యనారాయణ ప్రజా పాలన గ్రామసభలో ఎస్పీ నారాయణ రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి సంబంధించిన సంక్షేమ పథకాల అర్హత జాబిత,తదితర వివరాలను పరిశీలించి ప్రజలతో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత అధికారులు కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రజలకు ఎలాంటి విజ్ఞప్తి,అభ్యంతరాలు ఉన్న సంబంధిత వ్యవసాయ,రెవిన్యూ,గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలియజేశారు. అనంతరం పోలీసు బందోబస్తు పరిశీలించి ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారుకు సూచించారు. ఏదైనా గ్రామంలో సమస్య తలెత్తితే వెంటనే పోలీస్ అధికారులు హాజరు కావాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ నారాయణరెడ్డి బొంరాస్ పేట్ మండలం తుంకిమెట్ల గ్రామసభలో పాల్గొని పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో పరిగి డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,సీఐ,ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల స్వైర విహారంలో గొర్రె పిల్లలు బలి



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** ఇటీవల కాలంలో కుక్కలకు అదురు బెదురు లేకుండా గుంపులు గుంపులుగా ఎక్కడ పడితే అక్కడ స్వైర విహారం చేస్తూ చిన్న, పెద్ద లేకుండా ప్రజలను భయందోళనకు గురిచేయుటలో భాగంగా బుధవారం ఏకంగా నాంపల్లి మండలం పరిధిలోని ఇటీవల కాలంలో మల్లపురాజు పల్లి గ్రామానికి చెందిన మంటి పల్లి యాదయ్య ఇంటి దగ్గర వున్న తొమ్మిది గొర్రె పిల్లలు కుక్కల దాడిలో మృతి చెందడం జరిగింది. కుటుంబీకులు, స్థానికుల వివరాల ప్రకారం గ్రామంలో కుక్కలు విచ్చలవిడిగా ఇళ్లల్లోకి చొరబడి పిల్లలను, పెద్దవాళ్ళను భయాందోళనకు గురి చేస్తున్నాయని, గొర్రె పిల్లలను హతమార్చాయని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కుక్కల భారీ నుండి ప్రజలను, సాధు జంతువులను కాపాడాలని కోరారు. సుమారుగా రూ.45 వేల నుంచి 50వేల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు యాదయ్య తెలిపారు. బాధితుడు కుటుంబానికి ప్రభుత్వ నుంచి సహాయం అందేలా చూడాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి మేరీ స్వర్ణ కుమారి కి తెలిపినట్లు కుటుంబీకులు తెలిపారు.



# బ్లాక్ లో అప్లికేషన్ ఫారాలు దోచుకుంటున్న దాళారులు...



మాదాపూర్ క్రైమ్ మిర్రర్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాలకు సంబందించిన దరఖాస్తులు స్వీకరిస్తుంది. అప్లయ్ చేయడానికి అధికారులు పాములు లేవని చెప్పడంతో అగ్ర వ్యక్తం చేస్తున్న ప్రజలు కనీసం 100 నుండి 200 మంది ప్రజలకు అప్లికేషన్ పాములు ఇవ్వడం లేదని అగ్ర వ్యక్తం చేస్తున్న ప్రజలు. దీని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ వాళ్ళు ఫ్రీగా ఇవ్వాల్సిన దరఖాస్తు ఫామ్ లు దాళారులు అందిన కాడికి దోచుకుంటున్నారు. పేదలకు ఫ్రీగా ఇవ్వాల్సింది పోయి ఇలా దోచుకోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్త%శీ% చేస్తున్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని 107 వార్డ్ ఆఫీసులో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వ్యక్తుల నుండి 20 నుండి 30 రూపాయలు దాకా వసూలు చేస్తూ అక్కడ ప్రైవేట్ వాళ్ళు పై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలనీ ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

## నేతాజీ పోరాటం నేటి యువతకు ఆదర్శనీయం

## బిజెపి రాష్ట్ర నాయకురాలు చల్ల శ్రీలతరెడ్డి

**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు గురువారం నేరేడుచర్ల బిజెపి కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకురాలు, హుజూర్నగర్ నియోజకవర్గ ఇంచార్జి చల్ల శ్రీలతరెడ్డి మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను ఆలోచనలను సాధించే దిశలో యువత ఎల్లప్పుడూ సిద్దంగా ఉండాలని అన్నారు. పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి,మండల అధ్యక్షులు గొడ్డేటి పవన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు నేతాజీ ని ఆదర్శంగా తీసుకోవాలని అందరూ దేశ ఐక్యతకు పాటుపడాలని, భారతదేశ స్వాతంత్ర్యం సాధించడంలో సుభాష్ చంద్రబోస్ త్యాగాన్ని ధైర్యాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు , జిల్లా కౌన్సిల్ మెంబర్స్ సంకలమద్ది సత్యనారాయణరెడ్డి ,పార్తనబోయిన విజయ్ కుమార్,పట్టణ ఉపాధ్యక్షులు ఉరిమళ్ళ రామమూర్తి , జూలూరి అశోక్ , మండల ప్రధాన కార్యదర్శి పగిడి శ్రీనివాస్ , పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి ,మండల, పట్టణ బూత్ అధ్యక్షులు పుల్లెంల సతీష్ గౌడ్, ఏమిరెడ్డి శంకర్ రెడ్డి , కాలం నాగయ్య , ఎడవల్లి సైదిరెడ్డి , కాల్వ సైదులు , కిరణ్ కుమార్, కార్యకర్తలు కటికోల వినయ్ గౌడ్, దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# దశాబ్ద కాలం అధికారంలో ఉండి ఏ ఒక్కరికి ఒక్క ఇల్లు కూడా ఇవ్వని గత ప్రభుత్వం

## ప్రతిపక్ష నాయకులు ఇవాళ గ్రామ సభలలో ప్రజలను రెచ్చగొడుతున్నారు

## తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్



**కుత్బుల్లాపూర్, జనవరి 23 (క్రైమ్ మిర్రర్) :** 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్కరికి ఇల్లు కూడా ఇవ్వని గత ప్రభుత్వ పాలకులు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న గ్రామ సభలో ప్రజలను రెచ్చగొడుతున్నారని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని, దయచేసి అన్ని గ్రామాల ప్రజలు గ్రామ సభలలో అధికారులు చెప్పే విషయాలను పాటిస్తూ అధికారుల సలహాలు సూచనలు తీసుకోవాలని అన్నారు. ఆరు గ్యారెంటీలతో ప్రజల కలను ప్రజా ప్రభుత్వం నెరవేస్తుందని అన్నారు. కొంత మంది బిఆర్ఎస్ నాయకులు గ్రామసభలలో ప్రజలను రెచ్చగొట్టి అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని, గ్రామ సభలో లేని ఎజెండాలను లేవనెత్తి ప్రజలని అయోమయానికి గురి చేసి గొడవలకు దారి తీస్తున్నారని, అటువంటి వారికి ఖబర్దార్, ప్రజలు అన్ని గమనిస్తున్నారని తెలిపారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి నియోజకవర్గ మొత్తంలో ఏ ఒక్కరికి ఒక్క ఇల్లు ఇవ్వలేదు, కనీసం రేషన్ కార్డు ఇవ్వలేదు, అలాంటి మీరు అధికారం కోల్పోయాక ప్రజల కష్టాల గురించి మాట్లాడటం ఎంతవరకు సమంజసము అనేది ప్రజలు గుర్తుచేసుకోవాలి. అమాయక ప్రజలను రెచ్చగొట్టి గ్రామ సభలలో వచ్చే అధికారులను ఇబ్బంది పెట్టి పేద కుటుంబాలకు అన్యాయం చేసే దిశగా ఈ రోజు బిఆర్ఎస్ చేస్తుందని, దయచేసి అన్ని గ్రామాల ప్రజలు గమనించి మీరు ఏ ఏ పథకాలకు అర్హులైనవారో ఆ పథకాలు పొందగలని తెలిపారు. గ్రామ సభలో ఎన్ని ఎజెండాలు ఉన్నాయో అధికారులు క్లుప్తంగా మీకు వివరిస్తారని, మీకున్న సందేహాలను సంబంధిత అధికారులను అడిగి అడిగి తెలుసుకోవాలని అన్నారు.

# కాంగ్రెస్ నాయకులు రాజ్యాంగ పరిభక్షకులు

## రామమందిరానికి కుంభమేళాకు కాంగ్రెస్ నాయకులు ఎందుకు వెళ్లడం లేదు.

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.



**క్రైమ్ మిర్రర్, పెగడపల్లి :** రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షకుడు అని రాబోయే రోజుల్లో ఇండియా కూటమిదే అధికారమని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ చేసిన వ్యాఖ్యలు పిల్ల పుట్టకముందే కుల్ల కుట్టినట్లుందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం, ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న కుంభమేళా దేశ ప్రజలందరిది అని దాన్ని సొంతం చేసుకోవడానికి బీజేపీ ప్రయత్నం చేస్తుంది అని దయాకర్ చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని సుప్రీంకోర్టులో రాముడు లేడు రామాయణం లేదు అని పత్రాలు దాఖలు చేసిన కాంగ్రెస్ పార్టీకి రామ మందిర నిర్మాణం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు.గత పదిరోజులుగా ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహాకుంభమేళకు దేశ విదేశాలనుండి వచ్చి భారతీయ సంస్కృతి, సాంప్రదాయలను, సనాతన ధర్మాన్ని కీర్తిస్తుంటే కాంగ్రెస్ జాతీయ నాయకులు ఒక్కరు కూడా మహాకుంభమేళలో ఎందుకు పాల్గొనడం లేదని ప్రశ్నించారు. భారతదేశం శత్రుదేశాల మీద కసి పెంచుకోవడం లేదని అందుకే కరోనా సమయంలో పొరుగు దేశాలైన పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, బర్మా దేశాలకు వ్యాక్సిన్ తో పాటు ఆహార ధాన్యాలు సరఫరా చేసిన విషయాన్ని కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలన్నారు.భారతీయ జనతా పార్టీ ప్రత్యర్థి రాజకీయ పార్టీల మీద ఎప్పుడు శత్రుత్వం పెంచుకోదని ఒక్క ఓటు కొనగలిగే శక్తి ఉన్న నైతిక విలువలకు కట్టుబడి ఒక్కఓటు తేడాతో వాజపాయ్ గారి నేత్రుత్వంలో అధికారాన్ని వదులుకున్న విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తుపెట్టుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న ప్రతిసారి వారి స్వార్థ రాజకీయాల కోసం దేశ ప్రజలను వంచించి నెహ్రూ హాయంలో 16 సార్లు ఇందిరా హాయంలో 31 సార్లు రాజీవ్ గాంధీ హాయంలో 11 సార్లు మన్మోహన్ హాయంలో 6 సార్లు రాజ్యాంగాన్ని సవరించిన కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ మాత్రమే రాజ్యాంగ పరిరక్షకుడు అని సంభోదించడం హాస్యాస్పదంగ ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే దేశానికి ప్రమాదం అని భావించి బీజేపీకి ముచ్చటగా మూడోసారి దేశప్రజలు పట్టం కట్టిన విషయం చరిత్ర పుటల్లో నిలిచిపోతుందని అన్నారు. కాంగ్రెస్ కూటమికి ఢిల్లీలో బీటలు పారిన విషయం శత్రు దేశాలను ప్రేమించి సొంత దేశంపై విషం చిమ్మే అద్దంకి దయాకర్ పగటి కలలు కంటున్నారని ఎద్దేవాచేశారు.కాంగ్రెస్ హయాంలోనే రాజ్యాంగానికి తూట్లు పొడిచి 370 ఆర్టికల్ వక్ఫ్ బోర్డు చట్టం 1975లో ఎమర్జెన్సీ తీసుకొచ్చి దేశ ప్రజల హక్కులను కాలరాసిన కాంగ్రెస్ పార్టీ వంద ఎలుకలను తిన్న పిల్లి తీర్థయాత్రలు చేసినట్లు వ్యాఖ్యానించడం సిగ్గుచేటన్నారు.ముంబయిలో కసబ్ జరిపిన కాల్పుల్లో వందల మంది చనిపోయి వేలాది మంది క్షతగాత్రులు అయిన కేసులో ఉన్నత న్యాయస్థానం ఉరిశిక్ష వేస్తే అట్టి శిక్షను రద్దు చేయాలని అర్ధరాత్రి సుప్రీంకోర్టు మెట్లేక్కిన కాంగ్రెస్ పార్టీకి రాజ్యాంగం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు గంగుల కొమురెల్లి నాయకులు సంకిటి రవీందర్ రెడ్డి,షేరు అంజన్న,తడగొండ అంజి, శ్రీనివాస్,లక్ష్మినారాయణ, పెద్ది బీరయ్య, తోడేటి గట్టయ్య, ఘనంతుల పరశు రామ్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజాపాలనతోనే పేద ప్రజలకు మేలు

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** ప్రజాపాలనతోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, జాతీయ మిర్చి బోర్డు డైరెక్టర్ నాశిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు.గురువారం మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఆమని అధ్యక్షతన నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో కోట్లాది రూపాయలతో ములుగు జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు.అన్ని వర్గాల అర్హులైన ప్రజలకు మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనులకు ప్రత్యేక కోటాలో ఇల్లు మంజూరు అవుతాయని తెలిపారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రజాపాలన గ్రామ సభలో ప్రజలందరూ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ మమత,ఆర్.ఐ.ఏసుపాదం, జిపి ప్రత్యేక పాలనాధికారిణి విజయలక్ష్మి, వ్యవసాయ విస్తరణ అధికారిణి భావన, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ రాంబాబు అకినేపల్లి మల్లారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ మైనుద్దీన్ కాంగ్రెస్ నాయకులు ధూళిపాల బాలకృష్ణ, నాసిరెడ్డి నాగిరెడ్డి, లక్కీ వెంకన్న, కటుకూరి శేషయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజు, పూలమ్మ,గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బి.జె.పి ఆధ్వర్యంలో నేతాజీ జయంతి వేడుకలు



**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి :**స్వతంత్ర సమరయోధుడు జయంతులు తప్ప వర్ధంతులు ఎరుగని నాయకుడు ఆజాద్ హిందూ ఫౌజ్ స్థాపకులు నేతాజీ శుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి వేడుకలు బిజెపి పెగడపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి మాట్లాడుతూ నేతాజీ శుభాష్ చంద్రబోస్ గారికి బ్రిటిష్ పాలనలో ఉద్యోగం చేయడం అవమానంగా భావించి తన ఐఏఎస్ ఉద్యోగానికి తృణప్రాయంగా వదిలేసి రాజీనామా చేసి స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న గొప్ప దేశభక్తుడు అని కొనియాడారు. అసమయంలో ముందుండి ఉద్యమాన్ని నడిపించడానికి గాంధీ, నెహ్రూలను ఒప్పించి కాంగ్రెస్ పగ్గాలు చేపట్టి బ్రిటిష్ పాలకులను గండగడలాడించాడని అన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్, , మాజీ మండల అధ్యక్షులు గంగుల కొమురెల్లి, శేరు అంజన్న, కొత్తూరి బాబు, సంకిటి రవీందర్ రెడ్డి, కోట మల్లేశం తోడేటి గట్టయ్య తడగొండ అంజి పోరేటి మల్లేష్ కడారి జనార్ధన్ కూన కుమార్ శ్రీనివాస్, ఘనంతుల పరశురామ్, పెద్ది బీరయ్య, లక్ష్మినారాయణ అజయ్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డా. రెడ్డిస్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్, డిగ్రీ అభ్యర్థులకు మెగా జాబ్ మేళా

**జగిత్యాల బ్యూరో ముస్తాఫా (క్రైమ్ మిర్రర్):** జిల్లా కేంద్రంలోని ఎస్.కె.ఎన్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఈ నెల 28వ తేదీన 28/01//2025) మంగళవారం రోజున డాక్టర్ రెడ్డిస్ ల్యాబరేటరిస్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి. నారాయణ, రెడ్డి ల్యాబ్స్ హెచ్ఆర్ ఐ.అచ్యుత రామరాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023-2024 విద్యాసంవత్సరంలో ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించివారికి, అలాగే డిగ్రీ బిఎస్సి కోర్సులో కెమిస్ట్రీ ఒక సబ్జెక్టుగా చదివి 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించివారికి, తెలుగు భాషపై పట్టు ఉండి, ఇంగ్లీష్ భాషపై ప్రాథమిక అవగాహన కలిగిన విద్యార్థులను ప్రతిభఆధారంగా డా. రెడ్డీస్ లాబోరేటరీస్ వారు ఎంపిక చేసుకొని పై చదువులు చదివిస్తూ, ఉద్యోగ అవకాశం కల్పిస్తుందని, తగిన వేతనం కూడ ఇస్తుందని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులలో ఇంటర్మీడియట్ పూర్తి చేసినవారు ఎస్.ఎస్.సి., ఇంటర్మీడియట్ మెమోలు,రెండు పాస్ ఫొటోలు, ఆధార్ కార్డు, ఆదాయం సర్టిఫికెట్, డిగ్రీ పూర్తి చేసినవారు ఎస్.ఎస్.సి., ఇంటర్మీడియట్, డిగ్రీ, మెమోలు, రెండు పాస్ ఫొటోలు, ఆధార్ కార్డు, ఆదాయం సర్టిఫికెట్ వంటి ఒరిజినల్ పత్రాలతో హాజరు కావాలని సూచించారు. వివరాలకు డా. పి. తిరుపతి. ఏం. విజేందర్ రావు, బి. రాజేశం 9963117456, 9440169997, 9177877306 మొబైల్ నెంబర్లు యందు సంప్రదించాలని పేర్కొన్నారు.




# ప్రజాపాలన, గ్రామసభ లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య






**మోటకొండూరు, జనవరి 23(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చాడ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియన్నారు.రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఆరు లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40 వేల రేషన్ కార్డులు ఇచ్చారన్నారు.మన ప్రజా ప్రభుత్వంలో వాళ్ళ చేసిన తప్పులు, అప్పులను సరిజేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామన్నారు.కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామన్నారు.అదేవిధంగా గత సంవత్సర కాలంలో 20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమిలేని నిరుపేదలు అందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు,ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, ఇస్తామన్నారు.గుట్టలకు కొండలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు కాకుండా వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి 12000 ఇవ్వబోతున్నాము. మొదటి దశలో సొంత స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షలతోకట్టిస్తామన్నరు.ఈ నాలుగు రోజులపాటు జరిగే ప్రజా పాలన గ్రామసభలలోఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి, ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి గుర్తిస్తామన్నారు.ఈ కార్యక్రమాలన్నీ నిరంతరంగా జరుగుతాయి. జనవరి 26 కు కొంత మందికి మిగతా వారికి దశలవారీగా ఈ కార్యక్రమాలన్నీ అమలు చేయబోతున్నాం.ఎలక్షన్లో మాట ఇచ్చినట్టు 2 లక్షల వరకు రుణమాఫీని 22,000 కోట్లతో చేశామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అర్హులందరికీ అందిస్తున్నామని,మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతినెల 300 కోట్లు కడుతున్నాం.గ్యాస్ సిలిండర్లు 500 కే ఇస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఆశీస్సులతో ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తున్నామన్నారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి, వైస్ చైర్మన్ మదర్ గౌడ్,ఆర్డీవో కృష్ణ రెడ్డి , డిఆర్డిఓ నాగిరెడ్డి , సంబంధిత అధికారులు,చాడ గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**క్రైమ్ మిర్రర్, నందిగామ:** అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. గురువారం నందిగామ మండలంలోని అంతిరెడ్డిగూడ గ్రామంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పర్యటించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలుకు గ్రామసభలు నిర్వహించి అర్హులైన వారిని గుర్తించి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఇందులొ భాగంగా ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు.13 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరిస్తూ అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని ఎవరు ఆందోళన చెందకూడదని ఆయన ప్రజలకు స్పష్టం చేశారు. అంతిరెడ్డిగూడ గ్రామంపై గత పాలకులు కక్ష్య కటి అంతిరెడ్డిగూడ గ్రామపంచాయతి కాకుండా చేశారు అన్నారు. గ్రామ పంచాయతి ఏర్పాటు కు గ్రామస్తులు కోర్టుల చుట్టు తిరిగిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ ప్రెసిడెంట్ జంగా నర్సింహా, ఎ ఈ హేమంత్, మాజీ ఎంపీటీసీ లు కొమ్ము క్రిష్ణ, కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి, బీసీ సంఘము ప్రెసిడెంట్ తుమ్మల నర్సింహా, గ్రామ కార్యదర్శి చక్రదర్, నాయకులు మార్క రమేష్, గుట్టుపల్లి యాదయ్య, మెక్కొండ యాదయ్య, జంగారి రాములు, గంగెట్టి శ్రీశైలం, జంగా జగన్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల జారీ నిరంతర ప్రక్రియ



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** సంక్షేమ పథకాలు జారీ నిరంతర ప్రక్రియ అని గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నడు ఇవ్వని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేసిందని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి తూడి భగవన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న 4 సంక్షేమ పథకాలు కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా నాలుగు సంక్షేమ పథకాల కొరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభ నిర్వహించి అర్హులు ఎవరు అనే అంశంపై పరిశీలించి ఎంపిక చేస్తారని తెలిపారు.లిస్టులో ఏ ఒక్క పథకానికి అర్హులు అయినా పేరు రాకుంటే చింతించాల్సిన అవసరం లేదని మరల దరఖాస్తూ చేసుకునే విధంగా అవకాశం ఉందని తెలిపారు.బిఆర్ఎస్ నాయకులు కావాలని ప్రజా ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని వారి మాటలు నమ్మి పథకాలను కోల్పోవద్దని అన్నారు. నాలుగు సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతూనే ఉంటాయని అర్హులు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.సంక్షేమ పథకానికి అర్హులు ఎవరు ఉన్నా పార్టీలకతీతంగా పథకాలు అందేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని అన్ని వర్గాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 24-1-2025


# 10 సంవత్సరాల అధికారంలో ఉండి ఏ ఒక్కరికి ఒక్క ఇల్లు, రేషన్ కార్డ్ కూడా ఇవ్వని గత ప్రభుత్వం

## ప్రతిపక్ష నాయకులు ఇవాళ గ్రామ సభలలో ప్రజలను రెచ్చగొడుతున్నారు

### కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



**సంస్థాన్ నారాయణపూర్, జనవరి 23 (క్రైమ్ మిర్రర్) :** 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్కరికి ఇల్లు కూడా ఇవ్వని గత ప్రభుత్వ పాలకులు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న గ్రామ సభలో ప్రజలను రెచ్చగొడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని, దయచేసి అన్ని గ్రామాల ప్రజలు గ్రామ సభలలో అధికారులు చెప్పే విషయాలను పాటిస్తూ అధికారుల సలహాలు సూచనలు తీసుకోవాలని అన్నారు. ఆరు గ్యారెంటీలతో ప్రజల కలను ప్రజా ప్రభుత్వం నెరవేస్తుందని అన్నారు.కొంత మంది బిఆర్ఎస్ నాయకులు గ్రామసభలలో ప్రజలను రెచ్చగొట్టి అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని, గ్రామ సభలో లేని ఎజెండాలను లేవనెత్తి ప్రజలని అయోమయానికి గురి చేసి గొడవలకు దారి తీస్తున్నారని, అటువంటి వారికి ప్రజలు అన్ని గమనిస్తున్నారని తెలిపారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి నియోజకవర్గ మొత్తంలో ఏ ఒక్కరికి ఒక్క ఇల్లు ఇవ్వలేదు, కనీసం రేషన్ కార్డు ఇవ్వలేదు, అలాంటి మీరు అధికారం కోల్పోయాక ప్రజల కష్టాల గురించి మాట్లాడటం ఎంతవరకు సమంజసము అనేది ప్రజలు గుర్తుచేసుకోవాలి. అమాయక ప్రజలను రెచ్చగొట్టి గ్రామ సభలలో వచ్చే అధికారులను ఇబ్బంది పెట్టి పేద కుటుంబాలకు అన్యాయం చేసే దిశగా బిఆర్ఎస్ చేస్తుందని, దయచేసి అన్ని గ్రామాల ప్రజలు గమనించి మీరు ఏ ఏ పథకాలకు అర్హులైనవారో ఆ పథకాలు పొందగలని తెలిపారు. గ్రామ సభలో ఎన్ని ఎజెండాలు ఉన్నాయో అధికారులు క్లుప్తంగా మీకు వివరిస్తారని, మీకున్న సందేహాలను సంబంధిత అధికారులను అడిగి అడిగి తెలుసుకోవాలని అన్నారు.



## చేతి వ్రాత నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు చేతివ్రాత పోటీలు ఉపయోగపడతాయి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్ లో దస్తూరి (చేతి వ్రాత) పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన చేతి వ్రాత పోటీల్లో పాఠశాల ప్రాంగణమంతా కోలాహలం నెలకొంది. లార్డ్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో రాణించాలంటే చేతి వ్రాత ఆవశ్యకత గురించి, మన అందమైన చేతి వ్రాత మన వ్యక్తిత్వాన్ని, మంచి ప్రవర్తనను తెలియజేస్తుందని విద్యార్థుందరికీ వివరించారు. లార్డ్స్ వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులోనే మంచి చేతి వ్రాత లో శిక్షణ ఇవ్వడంలో విద్యార్థులలో మంచి మార్కులతో పాటు, ఓపిక, సహనం అలవడుతుందని, అందుకై చేతి వ్రాతలో ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే శిక్షణ ఇస్తున్నామన్నారు. చేతి వ్రాతలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, దస్తూరి శిక్షకుడు వెంకట్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## పిట్లం గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



**పిట్లం క్రైమ్ మిర్రర్:** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ఏర్పాటుచేసిన ప్రజా పాలన గ్రామ సభకు జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...సంక్షేమ పథకాలలో,విడుదల చేసిన జాబితా తుది జాబితా కాదని,అర్హులు నిరాశ పడకుండా మళ్లీ దరఖాస్తు చేసుకుంటే అధికారులు పరిశీలించి,లబ్ధిదారులకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు చేపడతారన్నారు.ఈ ప్రక్రియను అర్హులైన వారికోసం పిట్లం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిరంతరం దరఖాస్తు చేసుకునే విధంగా ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఇప్పుడు వచ్చిన జాబితా తుది జాబితా కాదని,ఈ జాబితాలో మార్పులు చేర్పులు ఉంటాయని సభాముఖంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో పిట్లం తహసిల్దార్ వేణుగోపాల్,ఎంపీడీవో కమలాకర్,ఎంపీఓ యాదగిరి,ఏపీవో,గ్రామపంచాయతీ సెక్రటరీ బలరాం,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి,సహకార సంఘం ఉపాధ్యక్షులు డాకూరి వెంకట్ రెడ్డి,వ్యవసాయ అధికారిని,మిషన్ భగీరథ ఏఈ సుధాకర్,ఆశ కార్యకర్తలు,అంగన్వాడి సిబ్బంది,గ్రామపంచాయ సిబ్బంది,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



## నెల్లికంటి పార్వతమ్మ చిత్రపటానికి నివాళులు

మునుగోడు క్రైమ్ మిర్రర్ : సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటీ సత్యం మాతృమూర్తి పార్వతమ్మ ఇటీవల మృతి చెందగా,ఆమె చిత్రపటానికి బిఆర్ఎస్ రాష్ట నాయకులు పాల్వాయి స్రవంతి రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం సత్యం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మేకల ప్రదీప్ రెడ్డి, మారగోని అంజయ్య గౌడ్,మేకల శ్రీనివాస్ రెడ్డి,చాపల శ్రీను,వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు.

## వార్డు సభలో దరఖాస్తు చేసుకొని వారికి మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) బడంగ్ పేట్ నగరపాలక సంస్థ పరిధిలోని 6, 7, 8, 9, 10, 19, 27, 31 డివిజన్లో రైతు బరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు కు సంబందించి వార్డుల వారీగా వార్డు సభలు నిర్వహించమైనది. ఎవరైనా దరఖాస్తు చేసుకొని వారు ఉంటే వారు నగరపాలక సంస్థ కార్యాలయంలోని హెల్ప్ డెస్క్ కౌంటర్ నందు దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి, కమిషనర్ సరస్వతి, కార్పొరేటర్లు, కొ-ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామసభలో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

### ప్రభుత్వ పథకాల జాబితాలో పేరు రాలేదని యత్నం

### ఆసుపత్రికి తరలించిన స్థానికులు





**క్రైమ్ మిర్రర్, ములుగు(ప్రతినిధి):** ప్రభుత్వ పథకాల లబ్దిదారుల జాబితాలో తమ పేరు రాకపోవడంతో మనస్తాపానికి చెందిన వ్యక్తి గ్రామసభలోనే ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గురువారం ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామసభ నిర్వహించారు. అక్కడకు కొత్తూరు గ్రామానికి చెందిన కుమ్మరి నాగేశ్వరరావు గ్రామసభకు హాజరయ్యారు. అయితే ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల జాబితాలో పేర్లు చెక్ చేయగా నాగేశ్వర రావు కుటుంబానికి రాలేదు. దీనిపై అక్కడ ఉన్న అధికారులను అడగ్గా అతని భార్య శాంతి అంగన్వాడి టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అలాగే వారికి 5 ఎకరాల భూమి ఉంది. అందువల్ల వారి దరఖాస్తును పక్కన పెట్టినట్లు తహశీల్దారు తెలిపారు. జాబితాలో తన పేరు లేదన్న విషయం అతనికే ముందే తెలుసు. దీనిని గ్రామసభలో అడగాలని, లేకపోతే అక్కడే ఆత్మహత్యకు పాల్పడాలని, ముందే ప్లాన్‌గా తన వెంట పురుగుల మందు తెచ్చుకున్నాడు. ప్లాన్ ప్రకారం తన వెంట తెచ్చుకున్న పురుగుల మందును తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. అంతే అక్కడున్నవారు ఒక్కసారిగా షాకైయ్యారు. వెంటనే అతన్ని ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. మళ్లీ దరఖాస్తు సమర్పిస్తే పరిశీలించి తప్పకుండా లబ్ధి చేకూర్చుతామని అధికారులు తెలిపారు.

## సొసైటీ నూతన కార్యాలయాలు,దుకాణ సముదాయాలను ప్రారంభించిన ఎమ్మెల్యే





**పిట్లం క్రైమ్ మిర్రర్ :** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంతోపాటు రాంపూర్(కాలన్),కారేగాం,తిమ్మా నగర్ గ్రామాల్లో గురువారం జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పర్యటించారు.ఈ సందర్భంగా రాంపూర్(కాలన్) హెడ్ క్వార్టర్,చిల్లర్గి ఫ్యాక్స్ కార్యాలయం రూ.22.50 లక్షలతో నిర్మించిన భవనాన్ని ఎమ్మెల్యే పూజా కార్యక్రమాల అనంతరం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.అంతకుముందు రాంపూర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఎన్నికల్లో విజయం సాధించినందుకు రాంపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పూలమాలవేసి శాలువాతో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు.పిట్లం మండల కేంద్రంలోని ప్యాక్స్ కార్యాలయ నూతన భవనం మరియు దుకాణ సముదాయాలను ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి,డిసిసిబి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కుంట రమేష్ రెడ్డి,సొసైటీ చైర్మన్ శపథం రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ డాకూరి వెంకట్ రెడ్డి,పిట్లం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి,మండల తహసీల్దార్ వేణుగోపాల్,ఆర్ఐ సితాల్,సొసైటీ సీఈవో సంతోష్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందడి బలరాంరెడ్డి,సొసైటీ డైరెక్టర్లు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంబిగే హనుమాన్లు,పిట్లం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ప్రమోద్ రెడ్డి



**మునుగోడు క్రైమ్ మిర్రర్ :** ప్రతిపక్ష పార్టీల మాయలో ఎవరు పడొద్దు అని,అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి అన్నారు.గ్రామాల్లో ప్రతిపక్ష నాయకులు గ్రామసభలో ప్రజలను రెచ్చగొడుతున్నారని,అధికారులు చెప్పే విషయాలు ప్రజలు గమనించాలన్నారు.

# మంత్రిపదవి, ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల్లో ప్రాధాన్యత కల్పించాలి

## కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి యాదవులదే కీలకపాత్ర

## సదర్ ను రాష్ట్రపండుగగా గుర్తించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, ఎంపీ ఏం అనిల్ కుమార్ యాదవ్ కి కృతజ్ఞతలు.

## అఖిల భారత యాదవ మహాసభ నూతన అధ్యక్షుడు రవీంద్రనాథ్ యాదవ్





**హైదరాబాద్, జనవరి 23(క్రైమ్ మిర్రర్):** గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి యాదవులు కీలక పాత్ర పోషించారని అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడు రవీంద్రనాథ్ యాదవ్ అన్నారు. ఇటీవల జైపూర్ లో జరిగిన అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం గురువారం ఉదయం ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడిన యాదవులకు మంత్రివర్గంలో స్థానం కల్పించడంతోపాటు టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల సీట్ల కేటాయింపుల్లో యాదవులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ రాష్ట్రంలోని నలుమూలల్లో ఉన్న యాదవుల అభివృద్ధి, సంక్షేమం కోసం తగిన కృషి చేస్తానని అన్నారు. అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు అఖిల భారత యాదవ మహాసభ జాతీయ అధ్యక్షులు స్వపన్ కుమార్ ఘోష్, కార్యనిర్వహక అధ్యక్షులు మాజీ ఎంపీ శ్యామ్ సింగ్ యాదవ్, జాతీయ కార్యనిర్వహక అధ్యక్షులు ఎస్ సోం ప్రకాష్ యాదవ్ , జాతీయ ఉపాధ్యక్షులు సత్య ప్రకాష్ సింగ్ యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి , దక్షిణ భారత ఇంచార్జ్ ఆర్. లక్ష్మణ్ యాదవ్ , నియామక పత్రాన్ని విడుదల చేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి బల్బీర్ సింగ్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే.. రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు, జిల్లా అధ్యక్షులకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు.జాతీయ న్యాయకత్వం తనపై నమ్మకం ఉంచి, గురుతర రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తన తండ్రి కీ.శే. చింతల లక్ష్మణ్ యాదవ్ అఖిల భారత యాదవ మహాసభకు చేసిన సేవలే స్ఫూర్తిగా అందరికీ అందుబాటులో ఉంటూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలనే దృఢ సంకల్పంతో ముందుకు రావడం జరిగింది చెప్పారు. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులుగా, కోకపేట్ శ్రీ కృష్ణ యాదవ్ భవాన్ ట్రస్ట్ ఛైర్మన్ గా పనిచేసిన అనుభవంతో యాదవుల అభివృద్ధి కోసం మరింత సమర్ధవంతంగా పని చేస్తానని అన్నారు. అలాగే దశాబ్ది కాలంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తోపాటు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసిన జాతీయ సంరక్షకులు బద్దుల బాబురావు యాదవ్ వంటి అనుభవజ్ఞులతో పనిచేయడం ఎంతో ఉత్సాహాన్ని నింపిందని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి యదవులందరిని సంఘటిత పరిచి.. వారి సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. త్వరలోనే రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అన్ని విభాగాలను కలుపుకొని.. పునః పరిశీలించి కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తానని ఆయన తెలిపారు. కులగణన జరిగేంత వరకు రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్య నాయకులతో చర్చించి తగన కార్యాచరణ రూపొందించి, తనవంతు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా సదర్ పండగను తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాజ్యసభ సభ్యులు ఏం అనిల్ కుమార్ యాదవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## జన్మదిన వేడుకలకు హాజరైన రైతు కమిషన్ సభ్యుడు వెంకన్న యాదవ్

**క్రైమ్ మిర్రర్ మద్దిరాల** తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలోని రెడ్డిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దగ్గుల మల్లయ్య కుమారుడు దగ్గుల ప్రదీప్ జన్మదిన వేడుకలలో కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో రెడ్డిగూడెం గ్రామ యూత్ కాంగ్రెస్ లో ప్రదీప్ చాలా చురుకుగా పనిచేస్తున్నాడని ముందు ముందు కూడా ఇదే విధంగా పార్టీ కోసం పని చేయాలని అదేవిధంగాప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటానని అన్నాడు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముక్కాల ఆవిలామల్లు యాదవ్, మాజీ సర్పంచ్ బరపటి ఉపేందర్, జిల్లా నాయకుడు అరుణ్ కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లేష్, వినోద్ రావు , శ్రీధర్ , చంద్రయ్య బరపటి శీను ,అఖిల్ రెడ్డి, కొమురయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## సంవత్సరీకానికి హాజరైన రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్



**మద్దిరాల క్రైమ్ మిర్రర్:** మద్దిరాల మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు నల్లారి సందీప్ రావు తండ్రి పాపారావు సంవత్సరీకానికి హాజరైనా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీకి పాపారావు చేసిన సేవలను గుర్తుచేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు అరుణ్ కుమార్, మద్దెల బిక్షపతి, మాజీ సర్పంచ్ బరపటి ఉపేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు దగ్గుల మల్లయ్య మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లెష్, వెంకన్న పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ఆదేశానుసారం ఆర్టిఐ కమిషనర్ లను నియమించాలి

### సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జనగామ జిల్లా ఇంఛార్జి ఎలమకంటి నాగరాజు

క్రైమ్ మిర్రర్ ప్రతినిధి,హైదరాబాద్: హైదరాబాదులోని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ పాల్గొని, జనగాం జిల్లా ఇంఛార్జి గా ఏలమకంటి నాగరాజు ను ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామ గ్రామాన సమాచార హక్కుచట్టం గురించి ప్రజలకు, మరి ముఖ్యంగా యువకులకు చట్టాల పరంగా అవగాహన కల్పించి, వారిలో ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకునే విధంగా అవగాహన సదస్సు కార్యక్రమాలు నిర్వహిస్తామని అలాగే సమాచారం కోసం దరఖాస్తు పెట్టిన దరఖాస్తుదారుడుకి సరైన సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని,అలాగే హైకోర్టు,సుప్రీంకోర్టు ఆదేశానుసారం సమాచార హక్కు చట్టం కమిషనర్లను వెంటనే నియమించాలని, సమాచార హక్కు చట్టం కమిషనర్ ఆఫీసులో కమిషనర్ లు లేక కొన్ని వేల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి.ప్రజాపాలనలో పారదర్శకత అందించాలంటే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియా రెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్, వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు గౌసుద్దీన్ మహమ్మద్ షేక్, రాజు, మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.






## క్రీడలు ఆత్మస్థైర్యం నింపు తాయి

### క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల బహుకరణ

### టోర్నమెంట్ నిర్వాహకులు వడ్ల కొండ రమేష్ యాదవ్

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** మండల పరిధిలోని మెల్లవాయి గ్రామములో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ క్రీడల ముగింపులో గెలుపొందిన టోర్నమెంట్ విజేతలకు బహుమతులను అందజేయడం జరిగిందని టోర్నమెంట్ నిర్వాహకులు వడ్ల కొండ రమేష్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండడానికి పెంపొందిస్తాయని, క్రీడలు ఆత్మస్థైర్యం నింపుతాయని, మానసిక ప్రశాంతతను, ఉలాసాని పొందవచ్చని, స్నేహ సంబంధాలు ఎక్కువగా దృఢ పడతాయని అన్నారు. అనంతరం ఈ టోర్నమెంట్లో మొదటి విజేతగా ఎవర్ గ్రీన్ టీం, ద్వితీయ విజేత మెల్లవాయి టీమ్, తృతీయ విజేతగా పసునూరు టీమ్ విజేతలుగా నిలిచాయని, మొదటి బహుమతి రూ. 50 వేలు, ద్వితీయ బహుమతి రూ.30 వేలు, తృతీయ బహుమతి రూ.15 వేలు విజేతలకు టోర్న మెంటు దాతలు నగదు బహుమతి , షీల్డ్స్ ,మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి దాత వడ్ల కొండ రమేష్ యాదవ్, ద్వితీయ బహుమతి దాత పల్స నరసింహ గౌడ్, చేపూరి సీతారాములు, తృతీయ బహుమతి దాతలు పల్స సైదులు, టోర్నమెంట్ ఆర్గ నైజర్స్, క్రీడాకారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## "అంతర్వాహిని" ప్రత్యేక సంచిక ఆవిష్కరణ



**కోదాడ జనవరి 23 క్రైమ్ మిర్రర్:** కోదాడలోని స్థానిక పెన్షనర్స్ భవనములో "తెర" సాంస్కృతిక కళామండలి, కోదాడ రచయితల సంఘం, కోపరేటివ్ ఉద్యోగుల సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర జాయింట్ రిజిస్ట్రార్ ఆఫ్ కోపరేటివ్ తుమ్మా ప్రసాద్ ఉద్యోగ విరమణ సందర్భంగా కోదాడలో అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశానికి కోదాడ రచయితల సంఘం అధ్యక్షులు పుప్పాల కృష్ణమూర్తి అధ్యక్షత వహించగా, తుమ్మా ప్రసాద్ తో ఉన్న అనుబంధాన్ని వారి ఉద్యోగ ప్రస్థానాన్ని తెలియజేస్తూ ప్రచురించిన "అంతర్వాహిని"ప్రత్యేక సంచికను డాక్టర్ జాస్తి సుబ్బారావు ఆవిష్కరించారు. ఈ పుస్తకాన్ని స్థానిక కే.ఆర్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు ఉపన్యాసకులు శ్రీ వేముల వెంకటేశ్వర్లు గారు సమీక్షించారు. ముఖ్యఅతిథిగా కవి, రచయిత, సుధా బ్యాంకు ఫౌండర్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ పాల్గొని మాట్లాడుతూ ... సమర్ధవంతమైన అధికారిగా, క్రమశిక్షణ అంకితభావంతో పనిచేశారని వారి సేవలను కొనియాడారు. ఇకనుంచి కవిగా రాణించాలని అన్నారు. రాష్ట్ర పెన్షనర్స్ సంఘం ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య మాట్లాడుతూ వారి కుటుంబంలో అందరూ క్రమశిక్షణ కలిగిన ప్రభుత్వ ఉద్యోగులు కావడం అభినందనీయమని, ప్రజలకు సేవలతో పాటు, మంచి రచయితగా సమాజాన్ని మేలుకొలపడం అభినందనీయమని, వారితో ఉన్న ప్రత్యేక అనుబంధాలతో కూడిన ప్రత్యేక సంచికను ముద్రించినందుకు అభినందనీయులు అన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపాటి శ్రీనివాసరావు , తుమ్మ భాస్కర్ , మేదరమెట్ల వెంకటేశ్వర్లు, ఖలీల్ అహ్మద్, సైదా నాయక్, పి.ఎ.సి.ఎస్ కార్యదర్శి యేసయ్య, డిగ్రీ క్లాస్మేట్ వీరయ్య, సీనియర్ ఇన్స్పెక్టర్ రవి, బంధువులు, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంగిశెట్టి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## చెందిప్ప లో నిర్వహించిన గ్రామసభలో గందరగోళం

### ప్రజల ,అధికారుల మధ్య సమన్వయ లోపం

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** శంకర్ పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో నిర్వహించినటువంటి ప్రజాపాలన గ్రామ సభలో గందరగోళం నెలకొంది. ప్రజలలో సరైన లబ్ధిదారులు ఎంపిక చేయడంలో అధికారులు నిర్లక్ష్య వైఖరిని తప్పుపడుతూ గ్రామస్తులు అధికారులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్లు ,రైతు భరోసా ,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, తెల్ల రేషన్ కార్డుల పథకాలలో గ్రామంలో మొత్తం కలిపి 133 తెల్ల రేషన్ కార్డులకు దరఖాస్తు చేయగా కేవలం 20 మంది మాత్రమే లబ్ధిదారులను ఎంపిక చేయడం ఎంతవరకు సమంజసం అధికారులను గ్రామస్తులు ప్రశ్నించారు. సరియైన లబ్ధిదారులను గుర్తించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ సమస్యను గుర్తించి తమకు న్యాయం చేయాలని పత్రికాముఖంగా గ్రామస్తులు అధికారులను ప్రభుత్వాన్ని కోరారు.ఈ ఘటనపై పంచాయతీ సెక్రటరీని వివరణ కోరగా ప్రభుత్వం నిర్ణయించినటువంటి నిబంధనల ప్రకారమే అర్హులను గుర్తించామని రానివారు మరల దరఖాస్తు చేసుకోవాలని కచ్చితంగా సరియైన లబ్ధిదారులకే పథకాల ఫలాలు అందుతాయని తెలిపారు.



## అంతరాష్ట్ర దొంగ అరెస్ట్

### వివిధ చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగను కోదాడ పోలీసులు గురువారం అరెస్టు చేశారు: సిఐ రాము



**కోదాడ జనవరి 23 ( క్రైమ్ మిర్రర్) :** కోదాడ పట్టణ సీఐ రాము తెలిపిన వివరాల ప్రకారం..మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని దార్ జిల్లా బద్వేల్ గ్రామానికి చెందిన నావెల్ సింగ్ అనే వ్యక్తి..ఈనెల 23వ తారీఖున కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్నాడు. ఈ నేపథ్యంలో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా..తాను సుమారు నెల రోజుల వ్యవధిలో కోదాడ టౌన్, తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని ఏలూరు రూరల్, బొమ్మూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పలు దొంగతనాలు చేసినట్లుగా ఒప్పుకున్నాడని పోలీసులు పేర్కొన్నారు. ఇటు నిందితుడు కోదాడ పట్టణ పరిధిలో గోల్డెన్ సిటీ వెంచర్ లో ఒక ఇంట్లో 20వేల రూపాయలు దొంగలించాడని, ఈ కేసు తాలూకు నగదు 1770 రూపాయలు అతడు వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిపారు. గోదావరి జిల్లాలకు సంబంధించి కేసులలో అతని వద్ద నుంచి సుమారు 13 తులాల బంగారు ఆభరణాలు ఒక కిలో వెండి వస్తువులు 10 రెస్ట్ వాచ్లను స్వాధీనం చేసుకుని జుడిషియల్ కస్టడీకి తరలించినట్లుగా తెలిపారు. ఈ నిందితుడిపై మధ్యప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 10 దొంగతనం కేసులు ఒక రేప్ కేసు నమోదు అయినట్లుగా తెలిపారు. ఈ కేసులలో పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చినట్లుగా సీఐ తెలిపారు. నిందితుడి అరెస్టులో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై రంజిత్ రెడ్డి ,ఐడి పార్టీ సిబ్బంది బాల్తు శ్రీనివాస్, సతీష్ నాయుడు, ఎల్లారెడ్డి లను సిఐ అభినందించారు. వివిధ చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగను కోదాడ పోలీసులు గురువారం అరెస్టు చేశారు."

# ఏపీ నూతన డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా?



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఏపీ నూతన డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా నియమితులయ్యే ఛాన్స్ ఉంది. 1992 బ్యాచ్‌కు చెందిన ఆయన ప్రస్తుతం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డీజీగా బాధ్యతలు నిర్వరిస్తుస్తున్నారు. ప్రస్తుత డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు ఈ నెల 31న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో హరీష్ గుప్తాను తదుపరి పోలీస్ బాస్‌గా నియమించనున్నట్లు తెలుస్తోంది. తిరుమలరావు ప్రస్తుతం ఆర్టీసీ ఎండీగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పదవీ విరమణ తర్వాత ఆయన్ను ఆ పోస్టులో కొనసాగించే అవకాశం ఉంది.కాగా, సార్వత్రిక ఎన్నికల సమయంలో హరీష్ కుమార్ గుప్తాను ఏపీ డీజీపీగా ఎన్నికల సంఘం నియమించింది. దీంతో కొన్ని రోజుల పాటు ఆయన ఆ పోస్టులో కొనసాగారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరుమలరావును డీజీపీగా నియమించింది. ఆయన పదవీ విరమణ చేశాక సీనియారిటీ జాబితాలో 1991వ బ్యాచ్‌కు చెందిన అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ మొదటి స్థానంలో ఉంటారు. హరీష్ గుప్తా రెండో స్థానంలో ఉన్నారు.

# ప్రపంచానికి మార్గదర్శిగా భారత్

## పలు కంపెనీలతో సిఎం చంద్రబాబు వరుస భేటీలు.. వేలకోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు



అమరావతి,జనవరి 23(ఆర్‌ఎన్‌ఎ): ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలో అత్యుత్తమ స్థానంలో ఉందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆర్థిక సంస్కరణలు, సరైన సమయంలో సాంకేతికత అందిపుచ్చుకోవాలని సూచించారు. జనాభా వైవిధ్యం, సుస్థిర వృద్ధిరేటు, పటిష్టమైన విధానాలతో పాటు సరైన నాయకత్వంతో ఇండియా బ్రాండ్ బలంగా ఉందని పేర్కొన్నారు. దావోస్‌లో మూడో రోజు సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఎపి బృందం ప్రఖ్యాత కంపెనీల సిఇఒలు, సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. భారత దేశం బ్రాండ్ ఇప్పుడు చాలా స్టాం÷-రగ్ గా ఉందని, దావోస్ లో వివిధ రాష్ట్రాలు పెట్టుబడుల కోసం పోటీపడుతున్నాయని తెలియజేశారు. దేశం కోసం అందరం కలిసి పని చేస్తున్నామని, సిఎంలుగా వేర్వేరు పార్టీలకు చెందినా, ప్రజల కోసం ఐక్యంగా ఆలోచిస్తామని బాబు వివరించారు. మేమంతా వేర్వేరు రాజకీయ పార్టీలకు చెందిన వారిమైనప్పటికీ భారత్ కోసమే పని చేస్తున్నామన్నారు. తాము దావోస్ నుంచి టెక్నాలజీని తీసుకెళ్లడానికి రాలేదని, ప్రపంచానికే మా దేశం టెక్నాలజీని అందజేస్తోందని, అది మా భారతీయుల సత్తా అని ప్రశంసించారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తోందని, గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధన రంగంలో భారత్ విశేష కృషి చేస్తోందని బాబు స్పష్టం చేశారు. దాదాపు అన్ని టెక్ కంపెనీల సిఇఒలు భారత సంతతికి చెందినవారే ఉన్నారని, సాంకేతికతను ముందుగా అందిపుచ్చుకున్న దేశంగా భారత్ ప్రయోజనాలు పొందుతోందన్నారు. వ్యాపార దక్షత, నైపుణ్యాలు ఉన్న యువత, జనాభా ఎక్కువగా ఉండటం భారత్ కు వరాలని సంతోషం వ్యక్తం చేశారు. ప్రపంచం మొత్తానికి ఇండియా సేవలందిస్తోందని, ప్రపంచంలో అన్ని ప్రాంతాల ప్రజలకు అత్యంత ఆమోదయోగ్యులు భారతీయులే ఉన్నారని చంద్రబాబు తెలియజేశారు.

# 6న ఎపి కేబినేట్ భేటీ

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఏపీ మంత్రివర్గ సమావేశం ఫిబ్రవరి 6న జరుగనుంది. ఉదయం 11 గంటలకు సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయం సర్క్యులర్‌ను జారీ చేసింది. ఈ సందర్భంగా ఫిబ్రవరి 4వ తేదీ సాయంత్రంలోగా ప్రభుత్వ శాఖల అధికారులు ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదం కోసం పంపాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ సమావేశంలో కీలక అంశాలను చర్చించి ఆమోదం తెలుపనున్నారు. పంచాయతీల్లో ఈ గవర్నెన్స్ అమలు తదితర అంశాలను చర్చించే అవకాశముంది. కాగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు లోకేష్, టీజీ భరత్, ఉన్నతాధికారులు దావోస్‌లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్రంలో పెట్టుబడులు తీసుకొచ్చేందుకు గాను దావోస్‌లో జరిగిన ప్రముఖ పారిశ్రామికవేత్తలను, ప్రముఖులను కలిశారు. నాలుగు రోజుల దావోస్ పర్యటన గురువారంతో ముగియనుంది. చంద్రబాబు బృందం అక్కడి నుంచి బయలు దేరి అర్ధరాత్రి ఢిల్లీకి, శుక్రవారం ఏపీకి చేరుకోనున్నారు.

# ఢిల్లీని డంపింగ్ యార్డులా మార్చిన ఆప్

## అక్రమ వలసదారులకు హారతి పట్టిన కేజ్రీవాల్

### ఎన్నికల ప్రచారంలో యూపి సిఎం యోగి విమర్శలు



**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** దేశ రాజధాని దిల్లీని ఆప్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్‌లా మార్చేసిందని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆరోపించారు. విదేశాల నుంచి అక్రమ వలసలను అడ్డుకోవడంలో విఫలమైందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో దిల్లీలో భాజపా ఏర్పాటు చేసిన ప్రచార ర్యాలీలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తున్నారు. వారికి అన్ని రకాల సౌకర్యాలను ఆప్ ప్రభుత్వం కల్పిస్తోంది. దిల్లీని డంపింగ్ యార్డ్‌లా చేసింది. యమునా నదిని మురికి కాలువగా మార్చింది. కుంభమేళా సందర్భంగా మంత్రులతో కలిసి ఇటీవల ప్రయాగ్‌రాజ్‌లో పుణ్యస్నానం ఆచరించా. ఇక్కడున్న యమునా నదిలో కేజ్రీవాల్ మునగగలరా..? దీనికి ఆయన నైతికంగా సమాధానం చెప్పాలి' అని సీఎం యోగి డిమాండ్ చేశారు. 'నొయిడా- గాజియాబాద్ రోడ్లకు దిల్లీలోని అధ్వాన రహదారులకు చాలా తేడా ఉంది. దిల్లీలో మురుగు పొంగి పొర్లిపోతోంది. నీటి సమస్య కొరత దిల్లీ ప్రజలను వేధిస్తోంది. 24 గంటల విద్యుత్ సరఫరా చేయలేకపోతోంది. అంతేకాకుండా ప్రజల నుంచి మూడు రెట్లు ఛార్జీలు వసూలు చేస్తోంది. సోషల్ మీడియా, మీడియా సమావేశాల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది. అబద్ధాలు చెప్పడమే ఆప్ నేతలకు పని' అంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. కాగా.. దిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తోంది. ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుండగా.. 8న ఫలితాలు వెలువడనున్నాయి. దేశ రాజధానిలో హ్యాట్రిక్ విజయం కోసం ఆప్ శాయశక్తుల ప్రయత్నిస్తోంది. మరోవైపు.. కాంగ్రెస్, భాజపా అధికారం కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి.

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

## సరస్వతీ పవర్ ప్లాంట్‌కు కేటాయించిన అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌ను రద్దు

**అమరావతి,జనవరి23(ఆర్‌ఎన్‌ఎ):** ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సరస్వతీ పవర్ ప్లాంట్‌కు కేటాయించిన అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసింది. సరస్వతీ భూముల్లో అసైన్డ్ ల్యాండ్స్ ఉన్నాయన్న అధికారుల నివేదికతో చర్యలు చేపట్టింది. పల్నాడు జిల్లా మాచవరం మండలం వేమవరంలో సరస్వతీ పవర్ ఇండస్ట్రీస్ భూముల రిజిస్ట్రేషన్‌ను క్యాన్సిల్ చేసింది. వేమవరంలో 20 ఎకరాలు, పిన్నెల్లి గ్రామంలో 4.84 ఎకరాల అసైన్డ్ భూమి రిజిస్ట్రేషన్‌ను కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశాలతో అధికారులు రద్దు చేశారు. ఈ మేరకు పిడుగురాళ్ల సబ్ రిజిస్ట్రార్ సురేశ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ భూములు వెనక్కు తీసుకోవాలని ఆదేశించారు. కాగా, పల్నాడు జిల్లా జగన్ కుటుంబానికి సరస్వతీ పవర్ ఇండస్ట్రీస్ భూములు కేటాయించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 1,516 ఎకరాల భూముల్లో అటవీ, ప్రభుత్వ భూములు ఉన్నాయనే ఆరోపణలు వచ్చాయి. చెన్నయపాలెం, వేమవరం, పిన్నెల్లి, తంగెడ గ్రామాల్లో మొత్తం 1,250 ఎకరాలు రైతుల నుంచి సరస్వతీ పవర్ ప్లాంట్ యాజమాన్యం కొనుగోలు చేసింది. అయితే, అప్పటి నుంచి ఆ భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేయలేదని స్థానికులు ఆరోపించారు. ఇదే భూముల్లో అటవీ శాఖ భూములు కూడా ఉన్నాయన్న వివాదంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సైతం పర్యటించారు. ఈ వ్యవహారంపై మరింత లోతుగా దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం పవన్ ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం సదరు భూముల్లో పూర్తి స్థాయి సర్వే చేపట్టింది. గత నవంబరులో అసైన్డ్ ల్యాండ్స్‌కు సంబంధించిన వ్యవహారంపై రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సర్వే నిర్వహించారు. ఇందులో భాగంగానే వేమవరం, పిన్నెల్లి గ్రామాల్లో 24.84 ఎకరాల అసైన్డ్ ల్యాండ్ ఉన్నట్లు గుర్తించారు. ఈ భూములు రద్దు కోరుతూ నివేదిక ఇవ్వడంతో సరస్వతి పవర్ ప్లాంట్స్ భూమిలోని అసైన్డ్ ల్యాండ్స్ రిజిస్ట్రేషన్ రద్దు చేశారు.

# కాగ్నిజెంట్ నుంచి త్వరలో శుభవార్త

## సీఈవో రవికుమార్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** కాగ్నిజెంట్ నుంచి త్వరలోనే ఏపీకి గుడ్‌న్యూస్ రాబోతోందని లోకేశ్ తెలిపారు. దావోస్ పర్యటనలో భాగంగా కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్‌తో మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖ, విజయవాడ, తిరుపతిలో 2.2 మిలియన్ చదరపు అడుగుల కోవర్కింగ్ స్పేస్ అందుబాటులో ఉందని తెలిపారు. కాగ్నిజెంట్ గ్రోత్ స్ట్రాటజీ, ప్రాంతీయ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా విశాఖపట్నం వంటి టైర్-2 నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించాలని కోరారు. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి వాటిలో హైస్కిల్డ్ వర్క్ ఫోర్స్‌ను తయారుచేయడానికి ఏపీ ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించాలని లోకేశ్ విజ్ఞప్తిచేశారు. కాగ్నిజెంట్ టెక్నాలజీస్‌లో పనిచేస్తోన్న 80వేలమంది ఉద్యోగులను టైర్ -1 నుంచి టైర్ -2 నగరాలకు మార్చేందకు ప్రణాళికలు ప్రకటించామని కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్ తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

# ఎవరు ఔనన్నా కాదన్నా తదుపరి నేత లోకేశే

## జన్మదిన శుభాకాంక్షలు చెబుతూ..అచ్చన్న ప్రకటన



**విశాఖపట్నం(క్రైమ్ మిర్రర్):** ఎవరు వద్దన్నా, కాదన్నా... టీడీపీకి చంద్రబాబు తర్వాత నాయకుడు లోకేష్. ఏ చిన్న పిల్లవాడిని అడిగినా ఈ విషయాన్నే చెబుతాడు... ఇందులో ఏ వివాదం లేదు. ఏ నిర్ణయాలు అయినా కూటమి పెద్దల నిర్ణయం తర్వాతే అమలు చేస్తాం. ఎవరూ వ్యక్తిగతంగా మాట్లాడటం మంచి విధానం కాదు...ఇదీ అందరూ పాటిస్తున్నాం' అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.ఏపీ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా లోకేష్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తు తున్నాయి. మంత్రి అచ్చెన్నాయుడు లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లోకేష్‌పై మంత్రి అచ్చెన్నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి సేవ చేయాలన్న ఉద్దేశ్యంతో నారా లోకేష్ రాజకీయాల్లోకి వచ్చారని అన్నారు. టీడీపీ కార్యకర్తల సంక్షేమానికి లోకేష్ విశేషంగా కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా లోకేష్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 2019 ఎన్నికల తర్వాత దుర్మార్గమైన వ్యక్తి రాష్ట్రానికి సీఎం అయ్యారని విమర్శించారు. ఆ సమయంలో టీడీపీ పార్టీ నేతలు, కార్యకర్తలను వైసీపీ నేతలు తీవ్రంగా వేధించారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఈ సమయంలో యువగళం పాదయాత్ర చేసి పార్టీ నేతలకు, కార్యకర్తలకు లోకేష్ ధైర్యాన్ని ఇచ్చారని చెప్పారు. కూటమికి 164 స్థానాలు రావడంలో లోకేష్ ప్రధాన భూమిక పోషించారని ఉద్ఘాటించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏపీకి భారీగా పెట్టుబడులు, పరిశ్రమలు వస్తున్నాయని తెలిపారు. కాగా.. మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. లోకేష్‌కు రాజకీయ, సినీ ప్రముఖులు విషెస్ చెబుతున్నారు. దీంతో పాటు తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు కూడా లోకేష్‌కు పుట్టిన రోజు వేడుకలను వాడవాడలా జరుపుతున్నారు. ఏపీ వ్యాప్తంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా నియోజకవర్గాల్లో కేక్ కటింగ్ చేసి, రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో లోకేష్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. టీడీపీ కేంద్ర కార్యాలయంలో లోకేష్ బర్త్‌డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను జరిపారు. అలాగే రక్తదాన శిబిరం నిర్వహించారు.

# జమ్ముకశ్మీర్‌లో మరణాలకు కారణం అదే : కేంద్రమంత్రి జితేంద్ర సింగ్

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** జమ్ము కశ్మీర్‌లోని రాజౌరీ జిల్లాలోని బుధాల్ గ్రామంలో అంతుచిక్కని మరణాలు సంభవిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే నెలన్నర రోజుల వ్యవధిలోనే మొత్తంగా 17 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే ఈ మరణాలకు కారణం ఏంటో తెలుసుకునేందుకు అటు రాష్ట్ర ఆరోగ్యశాఖతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా చర్యలు చేపట్టింది. కానీ ఇప్పటి వరకు ఎలాంటి కారణాలను కనుక్కోలేకపోయింది. అయితే తాజాగా దీనిపై కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్పందించారు. రాజౌరీ మిస్టరీ మరణాల వెనుక ఉన్న అసలు కారణాన్ని వెల్లడించారు. రాజౌరీ జిల్లాలోని బుధాల్ గ్రామంలో గతేడాది డిసెంబర్ నెల 7వ తేదీన ఓ కుటుంబం సహపంక్తి భోజనాలు చేసింది. అయితే తిన్న వెంటనే ఏడుగురు అస్వస్థతకు గురయ్యారు. విషయం గుర్తించిన కుటుంబ సభ్యులు వారిని ఆస్పత్రికి తీసుకెళ్లేలోపే ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు.

# విశాఖ సెంటిమెంటును కాపాడేందుకే ప్యాకేజీ

## ఆర్థిక ప్యాకేజీతో తప్పిన ప్రైవేటీకరణ ముప్పు

### కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ వివరణ



**భీమవరం,(క్రైమ్ మిర్రర్):** విశాఖ సెటిమెంటును కాపాడుతూ...నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం భారీ ప్యాకేజీ ఇచ్చిందని కేంద్ర ఉక్కు, పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలిపారు. రూ.11,440 కోట్ల ఆర్థిక ప్యాకేజీ ప్రకటిస్తే అందులో రూ.10,300 కోట్లు క్యాపిటల్ షేర్స్ కింద, రూ.1,140 కోట్లు వర్కింగ్ క్యాపిటల్‌గా కేటాయించామన్నారు. ప్రైవేటీకరణ నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను మినహాయించి, ఆంధ్రుల సెంటిమెంట్ కాపాడేందుకు కేంద్రం ఈ ప్యాకేజీ ప్రకటించిందని చెప్పారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీనివాసవర్మ మాట్లాడారు. 'ఏపీ చరిత్రలో పరిశ్రమను కాపాడేందుకు ఇచ్చిన అతిపెద్ద ప్యాకేజ్ ఇది. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి సాధించే అవకాశం కలిగినందుకు ఆంధ్రుడిగా గర్విస్తున్నా. దేశంలో స్టీల్ ఉత్పత్తి పెంచాలనేదే ప్రధాని మోదీ లక్ష్యం. ప్రస్తుతం నవంబర్, డిసెంబర్ జీతాలే రూ.230 కోట్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయి. అతి త్వరలో స్టీల్ ఎ÷-లాంట్ ఉద్యోగుల వేతన బకాయిలు చెల్లిస్తాం. ప్రైవేటీకరణ ప్రకటించాక కూడా వెనక్కు తగ్గి, భారీగా ప్యాకేజీ ప్రకటిస్తే ఇంకా కొందరు దుర్మార్గపు ఆరోపణలు చేస్తున్నారు. భవిష్యత్తులో విశాఖ స్టీల్‌ఎ÷-లాంట్‌కు మరో భారీ ప్యాకేజీ కూడా ఇస్తామని కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామి ప్రకటించారు. వైజాగ్ స్టీల్ ఎ÷-లాంట్ ప్రైవేటీకరణ కాదు. సెయిల్‌లో స్టీల్ ప్లాంట్ విలీనం చేయడం జరగదు. నష్టాల నుంచి బయటకు తీసుకొచ్చాక అప్పగించమని సెయిల్ చెప్పింది. ఈ నెలాఖరులోగా ముడిసరకు తీసుకొచ్చి, ఉత్పత్తి ప్రారంభిస్తాం. ఆగస్ట్ నెలాఖరుకి పూర్తి సామర్థ్యం పెంచి స్టీల్ ఎ÷-లాంట్‌ను నష్టాల బాటలోంచి లాభాల్లోకి తీసుకొస్తాం. సొంత గనులు లేకపోయినా వైజాగ్ స్టీల్ లాభాల్లో నడిచిన రోజులు ఉన్నాయి. దేశంలోని జిందాల్, జేఎస్‌డబ్ల్యూ వంటి ఎ÷-లాంట్‌లకూ సొంత గనులు లేవు.. అయినా లాభాల్లో ఉన్నాయి. సొంత గనులు ఉంటే నష్టాలు రావనేది వాస్తవం కాదని శ్రీనివాసవర్మ అన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 శుక్రవారం 24-1-2025

# నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలు





**గండిపేట్(క్రైం మిర్రర్):** భారత స్వాతంత్ర్య సమరవీరులలో అగ్రగణ్యుడు, అలుపెరుగని పోరాటంతో ఓటమి ఎరుగని వ్యక్తిత్వంతో, మాతృభూమి సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని రాజేంద్రనగర్ సర్కిల్ నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి పేర్కొన్నారు భారత స్వాతంత్ర్య సమరవీరులలో అగ్రగణ్యుడు, అలుపెరుగని పోరాటంతో ఓటమి ఎరుగని వ్యక్తిత్వంతో, మాతృభూమి సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని రాజేంద్రనగర్ సర్కిల్ నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి పేర్కొన్నారు స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు, తరతరాలకు తరగని స్ఫూర్తినిచ్చిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి (పరాక్రమ దినోత్సవం) సందర్భంగా . నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ని రాజేంద్రనగర్ సర్కిల్ నవ యువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో బుద్వేల్ నేతాజీ నగర్ గురువారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నేతాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమం లో అయన చిత్రపటానికి క్లబ్ ప్రతీ నిధులు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అదే విధంగా క్లబ్ సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేశారు బిస్కెట్ అరటి పండ్లను పంచిపెట్టారు ఈసందర్భంగా.విద్యార్థులకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్ర గురించి వివరించారు. నేటి విద్యార్థులు సమర యోధులను స్ఫూర్తి తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్, సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్, కళ్ల కిషోర్ రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు బాలకృష్ణ, ఉపాధ్యాయులు మమతా, మహేశ్వర్ , లక్ష్మి, యాదమ్మ.తదితరులు పాల్గొన్నారు



## అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

### మణికొండ మున్సిపాలిటీ చైర్మన్ కస్తూరి నరేందర్

**గండిపేట్(క్రైం మిర్రర్):** అర్హులందరికి సంక్షేమ పథకాలు అందిస్తామని మణికొండ మున్సిపాలిటీ చైర్మన్ కస్తూరి నరేందర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడ ప్రైమరీ స్కూల్‌లో 10,11,12,17,18 వార్డులకు సంబంధించిన వార్డు సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అత్యిథిగా హాజరై ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు లబ్ధిదారుల వివరాలను వెల్లడించారు. కొత్త ధరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జ్యోతిమల్లేష్, లక్ష్మినారాయణ, శ్వేతాకిరణ్‌కుమార్, పురుషోత్తం, కమీషనర్ ప్రదీప్‌కుమార్, టిపివో సంతోష్‌సింగ్, ఏఈ సంజయ్, మేనేజర్ శ్రీధర్, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## 8 గ్రామాలలో గ్రామసభలు

### రస భాసగా మారిన దామెర గ్రామసభ



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండలంలో మూడవరోజు నిర్వహించు గ్రామ సభలలో భాగంగా గురువారం దామెర, తుంగపాడు తిరుమలగిరి, నామ నాయక్ తండా, జాన్ తండా, చల్లవాని కుంట, ఫకీర్ పురం రేవెల్లి గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించడం జరిగింది. దామెర గ్రామంలో నిర్వహించిన గ్రామ సభ నాంపల్లి తహసిల్దార్ దేవస్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఇంద్రమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డుల లబ్ధిదారుల వివరాలను తెలియజేయడంతో ప్రజలు అధికారులు సర్వే క్షేత్రస్థాయిలో చేయలేదని, అసలు లబ్ధిదారులను గుర్తించి అర్హులైన లబ్ధిదారులకు పథకాలను అమలు చేయలేదని స్థానికులకు అధికారులకు మధ్య వాగ్వాదం జరగడంతో కొద్దిసేపు గ్రామసభ రస భాసగా మారింది. లబ్ధిదారుల లిస్టులో పేర్లు లేని వారు తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, వివిధ శాఖల సిబ్బంది, ఆయా గ్రామాల నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు ధరఖాస్తుల స్వీకరణ

**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ లతాప్రేమ్‌గౌడ్ అధ్యక్షతన వార్డు సభను నిర్వహించారు. కమీషనర్ శరత్‌చంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు వార్డు ప్రజలకు వివరించారు. నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ధరఖాస్తు దారుల జాబితాను చదివి వినిపించారు. జాబితాలో లేని వారి నుంచి నూతన రేషన్ కార్డు కోసం, రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడం కోసం, ఇందిరమ్మ ఇండ్లు కోసం, నూతన పెన్షన్ కోసం ధరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిలు కార్పొరేటర్లు సంతోషిరాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, పుష్పశ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.







## ఖానాపూర్‌లో వార్డు సభల్లో పాల్గొన్న చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్...

**గండిపేట్(క్రైం మిర్రర్):** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా వార్డు సభలు గురువారం కొనసాగాయి. ఖానాపూర్‌లో నిర్వహించిన సభలో అర్హులైన లబ్ధిదారులు రేషన్ కార్డులు రాని వాళ్లు, ఇందిరమ్మ ఇండ్లు రాని వారు మళ్లి అప్లై చేసుకోవాలని లబ్ధిదారులను కోరారు. ఈ గ్రామ సభలో నార్సింగి మున్సిపాలిటీ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్, కౌన్సిలర్లు అమరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణ, మాజీ సర్పంచ్‌లు గన్నయ్య, నర్సింహ్మా, పిఏసిఎస్ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, నార్సింగి మున్సిపల్ ఏఈ శ్రీనివాస్, వార్డు ఆఫీసర్లు రాకేష్, బిల్ కలెక్టర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ఆధారిత కంపెనీలతో దావోస్‌లో ఒప్పందాలా.?

### ఇదేనా రేవంత్ ఇన్నోవేటివ్ ఆలోచన

### ట్విటర్ వేదికగా సీఎంపై కేటీఆర్ సెటైర్లు



హైదరాబాద్:రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం దావోస్‌లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. దావోస్ వేదికగా జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో పలు కంపెనీలతో చర్చలు, ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఇప్పటికే మేఘా, స్కైరూట్ ఏరోస్పేస్, కంట్రోల్‌ఎస్ వంటి పలు కంపెనీలతో వేల కోట్ల ఒప్పందాలు జరిగాయి. అయితే ఈ పెట్టుబడుల ఒప్పందాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. రేవంత్ సర్కార్‌పై సెటైర్లు వేశారు. హైదరాబాద్ ఆధారిత కంపెనీలను దావోస్ తీసుకెళ్లి ఒప్పందాలు చేసుకోవటమేంటని అన్నారు. రేవంత్ సర్కార్ ఇన్నోవేటివ్ ఆలోచన, పాలన అంటే ఇదేనా? అని ప్రశ్నించారు. 'వినూత్న ఆలోచన అంటే ఏమిటి ? హైదరాబాద్ ఆధారిత కంపెనీలను స్విట్జర్లాండ్‌లోని దావోస్‌కి వేల మైళ్ల దూరం ప్రయాణించి పెట్టుబడులు ప్రకటించేలా చేయడం! నిజంగా సర్కస్‌లా ఉంది. హైదరాబాద్‌లో చాయ్ తాగుతూ పూర్తి చేయాల్సిన ఒప్పందాలను.. స్విట్జర్లాండ్‌లో హాట్ చాక్లెట్‌తో పూర్తి చేయాల్సి వచ్చింది.' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.



## సీపీఎం తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

### రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్రకుమార్

**గండిపేట్(క్రైం మిర్రర్):** నిరంతరం ప్రజల పక్షాన నిలిచిన ఏకైక పార్టీ సిపిఎం అని రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్రకుమార్ కోరారు. రాజేంద్రనగర్ సీపీఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కమిటి సభ్యులు ఎన్.జంగయ్య అధ్యక్షతన గురువారం మహాసభలకు అయ్యే ఖర్చు ఆర్థిక సహకారం చేయాలని కోరుతూ కరపత్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయడం కోసం నిత్యం ప్రజల సమస్యల పైన పోరాడుతున్న పార్టీ సీపీఎం పార్టీ కాబట్టి బస్తీలో ప్రజల వద్దకు వెళ్లి ఈ మహాసభల నిర్వహణకయ్యే ఖర్చు ఆర్థిక సహకారం చేయాలని కరపత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రజలు సానుకూలంగా స్పందిస్తూ సీపీఎం పార్టీ ఉద్యమాల దిక్సూచి, పోరాటాల సారధి, కష్టజీవుల గొంతుక అని ఆదరించడం జరిగిందన్నారు. ఈ మహాసభలు ఈ నెల 25వ తేదీ నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగుతాయన్నారు. మహాసభల విజయవంతం చేసేందుకు పరిశ్రమల యజమానులు, బిజినెస్ మాన్లు, ప్రజలు, కార్మికులు, మేధావులు, విద్యార్థులు తోచిన ఆర్థిక సహకారం చేసి ప్రజా పోరాటాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కమిటి సభ్యులు ఎస్.రామోహ్మన్‌రావు, జి.ఎం.కురుమయ్య, జి.ఎం.గట్టయ్య, బచ్చులకూర స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు కష్టం వస్తే చూస్తు ఊరుకోం

### సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్



**గండిపేట్(క్రైం మిర్రర్):** కార్మికులకు కష్టం వచ్చిందని తెలిసిన వెంటనే ముందడుగు వేసి వాటి పరిష్కారానికి ఎంతదూరమైన వెళతామని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్రకుమార్, సాయిబాబాలు అన్నారు. రాజేంద్రనగర్ మండలం కాటేదాన్ క్లస్టర్ పారిశారమిక ప్రాంతంలోని తిరుమల మెటల్ బాక్స్ పరిశ్రమలో పి.జగన్ కార్మికుడిగా పని చేస్తున్నాడన్నారు. ఈ నెల 22వ తేదీన మిషన్ దగ్గర పని చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కుడి చేతి బొటనవేలు విరిగిపోయిందన్నారు. గతంలో సైతం ఎడమచేతికి కూడా గాయాలైయ్యాయన్నారు. అయినా కూడా అదే పరిశ్రమలో పని చేస్తున్నాడన్నారు. కార్మికుడికి చికిత్స ఖర్చులతో పాటు పర్మినెంట్ ఉద్యోగిగా చేయాలని యాజమాన్యాన్ని కోరామన్నారు. దీనికి వారు సానుకూలంగా స్పందించి రాతపూర్వకంగా పత్రాన్ని ఇచ్చారన్నారు. కార్మికుడితో పాటు అతడి కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వెంకటేష్, కార్మికుడి భార్య శ్వేత, కుమారుడు నవీన్‌లు ఉన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.